www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, 07.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 206

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## రైతులకు సర్కారు గుడ్ న్యూస్

- రైతుభరోసా నిధుల విడుదల
- 2000 కోట్ల బకాయిలు ఉన్నట్టు వ్యవసాయశాఖ నివేదిక
- తాజాగా విడుదల చేసిన అధికారులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సోమవారం రైతుభరోసా(రైతుబంధు) నిధులు విడుదల చేసింది. ఐదు ఎకరాలకు పైబడి ఆరెకరాల్లోపు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులను జమ చేసింది. 39 లక్షల ఎకరాలకు గానూ రూ. 2000 కోట్ల నిధుల బకాయిలు ఉన్నట్లు గతంలో వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఈరోజు నుంచి ఈనెల తొమ్మిదో తేదీ వరకు పూర్తిస్థాయి రైతుభరోసా నిధులను విడుదల చేసే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈరోజు దాదాపు 4 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ అయినట్లు సమాచారం. రైతుభరోసా నిధులు పడుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఐదేకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి ప్రభుత్వం పలు దఫాలుగా రైతుభరోసా నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల వేళ రైతు భరోసా నిధులు పడటంతో రాజకీయంగా హాట్ టాపిక్ అయింది.





# మోదీ గ్యారంటీలకు వారంటీ అయిపోయింది


- కాంగ్రెస్ పాలనలో ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా పరిశ్రమలు
- బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు
- మల్కాజిగిరి బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా అనామకుడు
- కేసీఆర్ దోపిడీలో ఈటలకు వాటా ఉంది
- రిజర్వేషన్లు రద్దు చేసే పార్టీ కావాలా?
- దానం నాగేందర్, సునీతక్కను గెలిపించండి
- కార్నర్ మీటింగ్స్ లో సిఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మోదీ గ్యారంటీలకు వారంటీ అయిపోయిందని, బీఆర్ఎస్ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని అంబర్‌పేట తిలక్ నగర్ నుంచి ఫీవర్ ఆసుపత్రి వరకు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. అశేష జనసందోహం మధ్య జై కాంగ్రెస్ నినాదాలతో కార్యక్రమం హోరెత్తింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ప్రత్యర్థి పార్టీలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గత కాంగ్రెస్ పాలనలోనే హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. గతంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు తీసుకొచ్చామని చెప్పారు. మెట్రో రైలు కూడా రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని రేవంత్‌రెడ్డి వివరించారు. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. దానం నాగేందర్‌ను లక్ష మెజారిటీతో గెలిపిస్తే కేంద్రమంత్రిని చేస్తానని సీఎం ప్రకటించారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి ఉన్నా, అంబర్పేట్ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని, కనీసం ఇక్కడ వంతెన కూడా నిర్మించలేదని దుయ్యబట్టారు. నగరం అభివృద్ధి జరగాలంటే దానం నాగేందర్‌ను గెలిపించాలని, మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు చెప్పే మాటలకు అర్థం లేదన్న రేవంత్ రెడ్డి, కేటీఆర్ చీర కట్టుకొని ఆర్టీసీ బస్సు ఎక్కితే ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తాదని ఎద్దేవా చేశారు.

**మల్కాజిగిరి బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా అనామకుడు**

ఉప్పల్ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ను బీజేపీకి తాకట్టు పెట్టిందని, బీఆర్ఎస్ ఒక దిష్టిబొమ్మను ముందు పెట్టింది తప్ప .. ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, అయ్యా.. ఈటల రాజేందర్..2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ఆయన అన్నారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదని, 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటల పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా ఉప్పల్ కు వచ్చావా..? అని ఆయన ప్రశ్నించారు. నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతావ్.. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు.. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్.. కరోనా సమయంలో సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది నువ్వు కాదా రాజేందర్... నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్.. అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? గద్దర్ ను అవమానించిన నాడు ఎందుకు ప్రశ్నించలేదు.. కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ.. ఈటెలకు పదవి, పరపతి తప్ప.. తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు.. రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలి.. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు.. మోడీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప.. మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించండని అన్నారు.



## నేడు మూడో విడత పోలింగ్

- సర్వం సిద్ధం కేంద్ర ఎన్నికల సంఘం
- 93 స్థానాలకు పోలింగ్
- గాంధీనగర్ లో అమిత్ షా మరోసారి పోటీ
- ఓటరుగా ప్రధాని నరేంద్ర మోదీ
- గుణ నుంచి జ్యోతిరాదిత్య సింధియా పోటీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికల సమరంలో మూడో విడత పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం మూడో విడతలో వాస్తవానికి 94 స్థానాలకు పోలింగ్ జరగాల్సి ఉండగా, సూరత్ సీటు బీజేపీకి ఏకగ్రీవమైంది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీఅనంత్‌నాగ్ లోక్‌సభ నియోజకవర్గంలో రవాణా సమస్యలతో ఆరో విడతకు పోలింగ్ తేదీని మార్చారు. ఫలితంగా మూడో విడతలో 93 సీట్లకే పోలింగ్ జరుగుతోంది. గుజరాత్‌లోని 26 స్థానాలు మూడో విడతలో ఉండగా, సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని నామినేషన్ తిరస్కరణకు గురికావడం, ఇతర అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకోవడం వల్ల అక్కడ బీజేపీ అభ్యర్థి ముకేష్ దలాల్ ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఫలితంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకే మంగళవారం పోలింగ్ జరగనుంది. గుజరాత్‌లో 2014, 2019 ఎన్నికల్లో అన్ని సీట్లలోనూ కమలదళమే విజయం సాధించింది. గాంధీనగర్ నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి పోటీ చేస్తున్నారు. ఆయన ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సోనాల్ పటేల్‌ను బరిలోకి దింపింది. ఈ నియోజకవర్గంలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఓటరుగా ఉన్నారు. పోర్‌బందర్ నుంచి కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాజ్‌కోట్‌లో మరో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా పోటీ చేస్తున్నారు. గుజరాత్‌లోని 25 స్థానాలు, కర్ణాటకలోని 14 స్థానాలుw, మహారాష్ట్రలోని 11 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 10 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని మిగతా 2లో

## దేవుడి గుళ్ల కాడ ఒట్లు.. కేసీఆర్‌కు తిట్లు



- రోజు ఇదే ముఖ్యమంత్రి పని
- నా దెబ్బకు భయపడి రైతు బంధు ఏస్తున్నడు
- మిగిలిన గ్యారెంటీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ నే గెలిపించండి
- డిసెంబర్ 9 నాడు రుణమాఫీ అన్నడు.. అయ్యిందా?
- కావాలంటే బాజిరెడ్డి గెలవాలి
- బీడీ కార్మికులకు పింఛన్ ఇచ్చింది తెలంగాణలోనే
- నిజామాబాద్ రోడ్ షోలో కేసీఆర్

వివరాలు 2లో



## ఝార్ఖండ్‌లోని ఓ ఇంట్లో నోట్ల గుట్టలు

దాదాపు 20 కోట్ల నగదు సీజ్ ■ 10కి పైగా ప్రాంతాల్లో సోదాలు ■ రాంచీలో ముమ్మర తనిఖీలు

వివరాలు 2లో

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరణ



- జ్యుడిషియల్ కస్టడీలో తిహార్ జైలులోన్న కవిత
- బయటకు వస్తే దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉంది

వివరాలు 3లో

## ఈఏపీసెట్‌కు సర్వం సిద్ధం

వివరాలు 2లో

## తప్పడు హామీల కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

- కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే
- పదేండ్లు పాలించిన బీజేపీ ఏం చేసిందో చెప్పట్లేదు
- 5 నెలల పాలనలో ఏం జరిగిందో సిఎం చెప్పట్లేదు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మెదక్‌ను అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి నానా మాటలు అంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే. ఈ ఎన్నికల్లో రేవంత్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని హరీశ్‌రావు సూచించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. దేశాన్ని పదేండ్లు పాలించిన బీజేపీ ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పట్లేదు. 5 నెలల తన పాలనలో ఏం జరిగిందో రేవంత్ రెడ్డి కూడా చెప్పడం మిగతా 2లో

## ప్రజ్వల్ రేవణ్ణపై బ్లూ కార్నర్ నోటీసులు

### రేవణ్ణకు 4రోజుల సిట్ కస్టడీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

హాసన్ సెక్స్ రాకెట్లో ఆరోపణలు ఎదుర్కొంటూ విదేశాలకు పారిపోయిన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై బ్లూ కార్నర్ నోటీసు జారీ అయ్యింది. ఈ విషయాన్ని కర్ణాటక హోంమంత్రి డాక్టర్ జీ పరమేశ్వర ఆదివారం వెల్లడించారు. ఆయనను తిరిగి భారత్కు రప్పించేందుకు ఇంటర్పోల్ అధికారుల సాయం తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇంటర్ పోల్ సమాచారం ఇచ్చి ఆయన్ను గుర్తిస్తుందని తెలిపారు. ప్రజ్వల్ను తిరిగి రప్పించే విషయాన్ని సిట్ చూసుకుంటుందని చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం పనితీరును అభినందించిన పరమేశ్వర, సిట్ చట్ట ప్రకారం నడుచుకుంటుందన్నారు.



అంతర్జాతీయ పోలీసు సహకార సంస్థ నేరానికి సంబంధించిన నిందితుడి ఆచూకీ, వారి కార్యకలపాల అదనపు సమాచారాన్ని దాని సభ్య దేశాల నుంచి సేకరించేందుకు బ్లూకార్నర్ నోటీసును జారీ చేస్తుంది. మరోవైపు ప్రజ్వల్ రేవణ్ణ ఆదివారం భారత్కు తిరిగి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బెంగళూరు, మంగళూరు, గోవాలో ఆయన దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రజ్వల్ రేవణ్ణ బాధితులు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేసింది సిట్.సిట్ అదుపులో ఉన్న ప్రజ్వల్ తండ్రి, JDS ఎమ్మెల్యే HD రేవణ్ణను ఏసీఎమ్ఎమ్ కోర్టు జడ్జి ఎదుట మిగతా 2లో

# తప్పుడు హామీల కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

**మొదటిపేజీ తరువాయి**

లేదు. తెలంగాణ ఏడు మండలాలను ఏపీలో కలిపేందుకు సహకరించిన బీజేపీకి కూడా గుణపాఠం నేర్పాలి. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలు అమలు అవుతున్నాయని చెప్పాడు. అవి అమలవుతున్న గ్రామాల్లోనే కాంగ్రెస్ వాళ్లు ఓట్లు అడగండి. అమలుకాని చోట ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చినందకు కాంగ్రెస్ అధిష్టానం క్షమాపణ చెప్పాలి. వంద రోజుల్లో అమలు చేస్తామంటూ కాంగ్రెస్ రాసిచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. మెదక్ జిల్లా ముద్దుబిడ్డ కేసీఆర్ ఉద్యమాన్ని మెదక్ నుండే ప్రారంభించారు. రాష్ట్రమంతా ఉద్యమం చేపట్టారు. ఓటుతో కాంగ్రెస్, బీజేపీలకు మెదక్ ప్రజలు గుణపాఠం చెబుతారు. బీజేపీ 10 సంవత్సరాల పాలనలో ఆదానీ, అంబానీలకు మేలు చేసింది తప్ప పేదవాడికి చేసిందేమీ లేదు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేటలను జిల్లాలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసింది కేసీఆర్. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనం పోగొట్టుకోవడమే. ఉన్న జిల్లాలను పోగొట్టడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. మెదక్ బీజేపీ అభ్యర్థి గిమ్మిక్కులు, ఫేక్ వీడియోలతో ప్రచారం చేయబోతున్నాడు. ఫేక్ వీడియోలు, సోషల్ మీడియాలో బోగస్ ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు. తప్పుడు వార్తలపై, బోగస్ సోషల్ మీడియా ప్రచారాలపై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం. మెదక్ ప్రజలు నిజాలను గ్రహించి ఓటు వేయాలి అని హరీశ్‌రావు కోరారు.

# ఝార్ఖండ్‌లోని ఓ ఇంట్లో నోట్ల గుట్టలు



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో.. ఝార్ఖండ్‌లోని ఓ ఇంట్లో నోట్ల గుట్టలు బయటపడ్డాయి. అదంతా లెక్కల్లోకి రాని సొమ్ము అని, ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న సొమ్ము రూ.20 కోట్లుపైనే ఉంటుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద రాజధాని నగరం రాంచీలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ కేసులో ఝార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేసిన మాజీ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర రామ్ 2023లో అరెస్టయ్యారు. దర్యాప్తులో భాగంగా ఆయనకు చెందిన 10కి పైగా ప్రాంతాల్లో ప్రస్తుత సోదాలు జరిగాయి. ఈ క్రమంలోనే గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అలంఘీర్ ఆలం వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ లాల్‌కు సహాయకుడికి చెందినదిగా భావిస్తోన్న ఇంట్లో నోట్ల గుట్టలు దర్శనమిచ్చాయి. ఒక గదిలో కరెన్సీ కట్టలు పేర్చి ఉన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై భాజపా స్పందించింది. ''ఝార్ఖండ్‌లో అవినీతి ముగిసిపోలేదు. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో భాగంగా సదరు వ్యక్తులు దీనిని ఉపయోగించాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి'' అని కోరింది. పలు ప్రభుత్వ పథకాల అమలులో అవకతవకలకు పాల్పడ్డారని, రూ.100 కోట్ల మేర కూడబెట్టారని వీరేంద్రపై ఆరోపణలు ఉన్నాయి. అలాగే రాష్ట్రానికి చెందిన పలువురు రాజకీయ నేతలతో ఆయన జరిపిన లావాదేవీల వివరాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఇదివరకే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని ఆధారంగానే సోదాలు జరిగినట్లు తెలుస్తోంది.



# ప్రజ్వల్ రేవణ్ణపై బ్లూ కార్నర్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

హాజరుపరిచారు అధికారులు. అనంతరం నాలుగు రోజుల సిట్ కస్టడీ విధించారు జడ్జి. అంతకుముందు ఆయన్ను వైద్య పరీక్షల కోసం బౌరింగ్ అండ్ లేడీ కర్జన్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి స్థానిక కోర్టుకు తరలించారు. ఈ సమయంలో మీడియాతో మాట్లాడిన రేవణ్ణ, ఇదంతా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. తనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేకుండానే నిందితుడిని చేశారని తెలిపారు. శనివారం రాత్రి HD రేవణ్ణను సిట్ అధికారులు ఓ మహిళ కిడ్నాప్ కేసును ప్రాథమిక కారణంగా చూపి అరెస్ట్ చేశారు.

# నేడు మూడో విడత పోలింగ్

**మొదటిపేజీ తరువాయి**

9 స్థానాలు, ఛత్తీస్‌గఢ్‌లోని 7 స్థానాలు, బెంగాల్‌లోని 4 స్థానాలు, గోవాలోని రెండు స్థానాలు, దాద్రా నగర్ హవేలీ, డామన్‌డయ్యులోని రెండు స్థానాలు, బిహార్లోని 5, అసోంలోని 4 స్థానాలకు మంగళవారమే ఓటింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది.



## కర్ణాటకలో దిగ్గజ నేతలు..

కర్ణాటకలోని ధార్వాడ నుంచి ఇప్పటికే 3 సార్లు గెలిచిన బీజేపీ నేత, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నాలుగోసారి పోటీ చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ అభ్యర్థి వినోద్ అసూటీతో తలపడుతున్నారు. మరో కేంద్ర మంత్రి భగవంత్ ఖుబా బీదర్ నుంచి మరోసారి పోటీకి నిలిచారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రులు బసవరాజ్ బొమ్మై హవేరీ స్థానంలో, జగదీష్ షెట్టార్ బెల్గాంలో అదృష్టం పరీక్షించుకుంటున్నారు.

## మహారాష్ట్రలో రసవత్తర పోరు

మరాఠా రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ కుటుంబానికి కంచుకోటలాంటి బారామతిలో ఆయన కుమార్తె సుప్రియా సూలేపై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ పోటీకి దిగడం వల్ల పోరు రసవత్తరంగా మారింది. సుప్రియా సూలే కొత్త గుర్తుతో పోటీ చేస్తుండటం పోటీని మరింత కఠినంగా మార్చింది. రాజవంశానికి చెందిన షాహు ఛత్రపతి కాంగ్రెస్ అభ్యర్థిగా కొల్హాపూర్ నుంచి మరో రాజవంశస్థుడు ఉదయన్ రాజే భోసలే బీజేపీ అభ్యర్థిగా సతారా నుంచి పోటీలో ఉన్నారు. రత్నగిరిసింధ్‌దుర్గ్ స్థానంలో కేంద్ర మంత్రి నారాయణ్ రాణె పోటీ చేస్తున్నారు.

## యూపీ బరిలో ములాయం ఫ్యామిలీ

ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీపార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ కుటుంబ సభ్యులు పోటీలో ఉండడం వల్ల అందరి దృష్టి వారిపైనే ఉంది. మెయిన్‌పురి నుంచి అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ మరోసారి పోటీ చేస్తున్నారు. ములాయం సింగ్ యాదవ్ మరణంతో 2022లో జరిగిన ఉపఎన్నికలో డింపుల్ యాదవ్ 2.88 లక్షల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి రఘురాజ్‌సింగ్‌పై గెలిచారు. డింపుల్‌పై ఈసారి బీజేపీ యూపీ పర్యటక మంత్రి జయవీర్ సింగ్‌ను నిలిపింది. ఫిరోజాబాద్ నుంచి ఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌గోపాల్ యాదవ్ తనయుడు అక్షయ్ యాదవ్ మరోసారి పోటికి దిగారు. బదాయూ లోక్‌సభ స్థానం నుంచి శివపాల్ యాదవ్ కుమారుడు ఆదిత్య యాదవ్ తొలిసారి అదృష్టం పరీక్షించుకుంటున్నారు.

## 30 ఏళ్ల తర్వాత లోక్‌సభ బరిలో దిగ్విజయ్

మధ్యప్రదేశ్‌లోని గుణ నుంచి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పోటీ చేస్తున్నారు. 2019లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆయన లక్షకుపైగా ఓట్ల తేడాతో తన రాజకీయ జీవితంలో తొలిసారి ఓటమి పాలయ్యారు. తర్వాత బీజేపీలో చేరి కేంద్ర మంత్రి అయ్యారు. ఒకప్పటి బీజేపీ అగ్రనేత, 2023లోకాంగ్రెస్‌లో చేరిన రావ్ యాదవేంద్ర సింగ్ యాదవ్‌తోసింధియా ఈసారి తలపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విదిశ నుంచి పోటీ చేస్తున్నారు. రాజ్‌గఢ్‌లో కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్ సింగ్ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. 30 ఏళ్ల తర్వాత దిగ్విజయ్ సింగ్ లోక్‌సభ బరిలో నిలిచారు.

## బద్రుద్దీన్ అజ్మల్‌కు గట్టి సవాలు

అసోంలోని ధుబరీ నుంచి ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు బద్రుద్దీన్ అజ్మల్ పోటీ చేస్తున్నారు. 2009 నుంచి ఇక్కడ గెలుస్తున్న బద్రుద్దీన్‌కు ఈ ఎన్నికల్లో ఎదురుగాలి వీస్తోంది. డీలిమిటేషన్‌లో భాగంగా ముస్లింలు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాలను వేరే పార్లమెంట్ స్థానంలో కలపడం వల్ల ఈసారి ఆయనకు గట్టి సవాలు ఎదురవుతోంది. కానీ క్షేత్రస్థాయిలో బద్రుద్దీన్‌కు మంచిపేరు ఉండడం కలిసి వచ్చే అంశం.

## ఎన్నికల బరిలో రూ.1361 కోట్ల ఆస్తిపరురాలు

గోవాలో ఉన్న రెండు లోక్‌సభ స్థానాలైన ఉత్తర గోవా, దక్షిణ గోవా స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరగనున్నాయి. గోవాలోని ప్రముఖ పారిశ్రామిక కుటుంబం నుంచి వచ్చిన పల్లవి డెంపో దక్షిణ గోవా నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. రూ.1361 కోట్ల ఆస్తులున్న ఆమె మూడో విడతలో అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. గోవాలో తొలిసారిగా బీజేపీ తరఫున పోటీ చేస్తున్న మహిళగా డెంపో నిలిచారు.

# దేవుడి గుళ్ల కాడ ఒట్లు.. కేసీఆర్‌కు తిట్లు




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దేవుడి గుళ్లకాడ ఒట్లు, కేసీఆర్ మీద తిట్లు తప్ప ముఖ్యమంత్రికి వేరే ఏం పనిలేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేస్తున్న కేసీఆర్.. ఇవాళ నిజామాబాద్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ పార్క్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు మెడలు వంచాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు.

'కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే రాష్ట్రంలో మహిళలందరికీ రూ.2,500 చొప్పున ఇస్తమన్నరు. మరె రూ.2,500 వచ్చినయా..? రాలేదా..? నిజామాబాదోళ్లకు వచ్చినయటగా..? రాలేదా..? మరె రావాల్నంటె ఏంజెయ్యాలె..? పిడికిలి బిగించాలె. పోరాటం జెయ్యాలె. మెడలు వంచాలె. కరెంటు సక్కగ రావాలన్నా, వాళ్లిచ్చిన హామీలు నెరవేరాలన్నా, ఇయ్యాల దెబ్బకు భయపడి రైతుబంధు ఏసినట్లుగా.. వాళ్లిచ్చిన గ్యారంటీలన్నింటిని అమలు చేయాలన్నా బీఆర్ఎస్ గెలువాలె. ఓ ముఖ్యమైన మాట.. ఎనకటికి ఒగాయన చెప్పిండాట. 'రేపు మా ఇంట్ల లడ్డూల భోజనం' అని. ఎప్పుడు జూసిన గదే ఉంటది. ఎన్నడుపోయినా రేపు అనే ఉంటది. ఇప్పుడు ఏం జెప్తున్నడు ముఖ్యమంత్రి..? కేసీఆర్ లక్ష రూపాయల రుణం మాఫీ జేసిండుగా.. ఇగ మేం రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తం అని చెప్పున్నడు. డిసెంబర్ 9 నాడే మాఫీ చేస్తం అన్నడు. మరె మాఫీ అయ్యిందా..? రేపు రూ.2 లక్షల రుణమాఫీని కక్కించేదాకా బీఆర్ఎస్ కొట్లాడాలె. బీఆర్ఎస్ కొట్లాడాలె అంటే నిజామాబాద్‌లో బాజీరెడ్డి గోవర్ధన్‌రెడ్డి గెలువాలె' అని కేసీఆర్ అన్నారు.

'ముఖ్యమంత్రి ఏడికిపోతే ఆడ ఒట్లు పెడుతున్నడు. బాసరకు పోయి సరస్వతి అమ్మవారి మీద ఒట్టువెట్టిండు. యాదాద్రికి పొయ్యి ఒట్టు వెట్టిండు. ఆయనకు వేరే ఏం పనిలేదు. దేవుడి గుళ్లకాడ ఒట్లు, కేసీఆర్ మీద తిట్లు. ఇదే జరుగుతుంది. మీ అందరికి నేను ఒక్కటే మనవి చేస్తున్నా. నేను ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన. తెచ్చిన తెలంగాణను ఒక పొదరిల్లులాగా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసిన. అన్ని వర్గాలను ఆదుకున్నం. నిజామాబాద్‌లో బీడీ కార్మికులు ఎక్కువగా ఉంటరు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, టీడీపీ హయాంలో ఎవడన్నా ఏకాణ ఇచ్చిండా బీడీ కార్మికులకు..? ఎవ్వలు గూడా ఇయ్యలే. బీడీ కార్మికులకు రూ.2 వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకున్నం. బీడీ కార్మికులను కాపాడినం. వాళ్ల టేకాదార్లకు కావాలంటే కూడా ఇచ్చినం. బీడీ కార్మికులంతా ఇయ్యాలా బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలె. మీ నీతి నిజాయితీ చూపించి బీఆర్ఎస్‌ను దీవించాలె' అని కోరారు.



'నరేంద్రమోదీ బీడీ కార్మికులకు ఏమన్నా ఇచ్చిండా. బీడీ కార్మికులకు ఒక్క తెలంగాణలనే పెన్షన్ ఇస్తరు. దేశంలో మరే రాష్ట్రంలో ఇయ్యరు. కాబట్టి మీ అందరికి మనవి చేస్తున్నా. ఈ బీజేపీ, కాంగ్రెస్ చెప్పేదంతా ట్రాష్. వట్టిదే. కాబట్టి మనం ముందుకు పోవాలె.. మన నీళ్లు కాపాడుకోవాలె.. మన బతుకులు కాపాడుకోవాలె.. తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఇంకింత తెలివికి తెచ్చుకోవాలె.. కరెంటు కోతలు పోవాలె.. చదువుకునే పిల్లలకు న్యాయం జరగాలె.. ఇయ్యన్నీ జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలువాలె' అని బీఆర్ఎస్ అధినేత అన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ తోడుదొంగలే..

- ల్యాండ్ జిహాద్ పై కఠినంగా చర్యలు
- 5 వేల ఎకరాలకు పైగా స్థలాన్ని కాపాడుకున్నాం
- కాళేశ్వరం అవినీతిపై విచారణ జరుగుతోందా?
- ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో కారు.. కార్ఖానాలోకి పోయిందని, చేతి పని అయిపోయిందని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఘాటు విమర్శలు చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన యువ సమ్మేళనంలో ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాము ఉత్తరాఖండ్ లో ల్యాండ్ జిహాద్ పై కఠినంగా చర్యలు తీసుకున్నామని, 5 వేల ఎకరాలకు పైగా స్థలాన్ని బలవంతపు ఆక్రమణల నుంచి కాపాడుకున్నట్లు వివరించారు. తాను బతికున్నన్ని రోజులు రిజర్వేషన్ల వ్యవస్థను ఎవరూ టచ్ చేయలేరని స్వయంగా మోడీ చెప్పారని, అయినా కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని విమర్శలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలేనని, కాళేశ్వరం అవినీతిపై అసలు విచారణ జరుగుతోందా? అని పుష్కర్ సింగ్ ధామి అనుమానం వ్యక్తం చేశారు. మహిళలకు రూ.2500, నిరుద్యోగ భృతి కింద రూ.4వేలు ఇస్తామన్నారని, మరి ఇచ్చారా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ వీటిపై ఆలోచన చేయాలని ఆయన కోరారు. రాజకీయాల్లో కిషన్ రెడ్డి వంటి మంచి వ్యక్తి దొరకడని, అందుకే ఆయన్ను గెలిపించి మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. తాను ఒక్కడిని ఓటింగ్ కు వెళ్లకుంటే ఏమవుతుందనే అలసత్వం మాత్రం ఓటర్లు వహించొద్దని పుష్కర్ సింగ్ ధామి కోరారు.



# అమిత్ షా ట్యాక్స్.. అంబానీ ట్యాక్స్ విన్నా

- ఆర్ఆర్ ట్యాక్ గురించి వినలేదు
- మతల మధ్య గొడవలు పెట్టాలని కుట్ర
- ఎంపీ రేణుకా చౌదరి కౌంటర్

**విశాలభారతీ,స్టేట్ బ్యూరో:**

అమిత్ షా టాక్స్, అంబానీ టాక్స్ విన్నామని, ఆర్, ఆర్ టాక్స్ వినలేదన్నారు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఏ హక్కు తో ఢిల్లీ పోలీసులు గాంధీ భవన్ లోకి వచ్చారని, ఢిల్లీ పోలీసులకు మాతెలంగాణ తడాఖా ఏంటో చూపిస్తామన్నారు రేణుకా చౌదరి. మర్యాదగా కాంగ్రెస్ సోషల్ మీడియా వాళ్ళని విడిచిపెట్టండని, ప్రజ్వల్ రెవన్న ను ఇంతకీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్ లో మహిళల పై దుర్భాషలాడిన వ్యక్తి నరేంద్ర మోడీ అని ఆమె విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ పై మోడీ అనుచిత వ్యాఖ్యలు చేశారని, దానికి నేనే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు రేణుకా చౌదరి. ఇలాంటి సంస్కారం లేని మోడీ మహిళలపై ప్రేమ కురిపిస్తుండని, కాంగ్రెస్ సోషల్ మీడియా పై కక్ష కట్టారన్నారు. రైతుల పైన జీపు తో తొక్కించి చంపిన బ్రిజ్ భూషణ్ కొడుక్కి పార్లమెంట్ టికెట్ ఇచ్చారని, అలాంటి వ్యక్తికి మీరు అండగా ఉన్నారా మోడీ అని ఆమె అన్నారు. మతాల మధ్య గొడవలు పెట్టాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ దేశంలో హిందువులకు ఉన్న హక్కులు మిగతా అన్ని వర్గాలకు ఉన్నాయని, నరేంద్ర మోడీ కేవలం హిందువలకు మాత్రమే ప్రధాన మంత్రా? ముస్లింలకు ప్రధాన మంత్రి కాదా? అని నిలదీశారు. మధించిన ఏనుగు మాదిరిగా వ్యవస్థ లన్నింటిని తొక్కివేస్తూంటే చూసి సిగ్గుపడుతున్నామన్నారు. ముస్లిం దేశాల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయని, హిందూ ధర్మాన్ని గౌరవించి కోట్లాది రూపాయలు వెచ్చించి తమ దేశాలలో హిందూ దేవాలయాలను నిర్మించి ప్రధాని మోడీని స్వాగతిస్తే ఆయన మాత్రం మీ దేశంలో ముస్లింలను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బీజేపీ చర్యలను చూసి ఆ దేశాల్లో ఉండే హిందువులు భయాందోళనలతో గడుపుతున్నారన్నారు. మొదటి ప్రధాని నెహ్రూ దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి మన వారు విదేశాల్లో సత్తా చాటేలా చేశారన్నారు. బీజేపీ నేతల వ్యాఖ్యల వల్ల విదేశాల్లో ఉన్న మనవారిపై అక్కడి వారు తిరగబడితే వాళ్లందరు ఏమైపోతారని కూడా ఆలోచించరా? అని ఫైర్ అయ్యారు.



# బీఆర్ఎస్, బీజేపీ లకు ఈసారి బుద్ధి చెప్పాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కేసీఆర్ తప్పిదాలతోనే నేడు నీటి కష్టాలు
- గత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా తీరు మారలే..
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. ముమ్మర ప్రచారం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పిదాలతోనే నేడు సామాన్య ప్రజలు, రైతులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండల కేంద్రాలలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని ఆయన అంటున్నారని.. రైతులకు ఇబ్బంది వచ్చింది అని కేసీఆర్ దుష్ప్రచారం చేయిస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కట్టిన కాళేశ్వరం కుంగి పోయి నీళ్ళన్నీ కిందకు పోయాయనీ తెలిపారు. 39 వేల కోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ చేపట్టారని, నీటి నిల్వ కు భిన్నంగా పనులు జరిగి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి నీళ్లు రాకుండా చేసింది కేసీఆర్ కదా అని ప్రశ్నించారు. తెలంగాణా లో మంచినీరు, కరెంటు, రైతు రుణమాఫీ ఇవ్వాలనేది తమ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.

## మోదీకి విదేశాలు తప్ప ప్రజలు అక్కర్లేదు..

గడిచిన పది సంవత్సరాల్లో దేశాన్ని పాలించిన ప్రధాని మోదీ తరచూ విదేశాలు తిరిగి ప్రజల కష్టాలు మర్చి పోయారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చింది ఏమీలేదనీ తెలిపారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్రం ఏ ఒక్కటీ నెరవేర్చలేదనీ అన్నారు. కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీపై ఆయన అవాకులు చెవాకులు పేలుతున్నారనీ.. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ మూడోసారి ప్రధానమంత్రి కావాలని ఉవ్విళ్లూరుతున్నాడనీ, ప్రజలు అలా జరగబోనివ్వరని తెలిపారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
3
మంగళవారం,
07.05.2024
హైదరాబాద్



# ప్రజలతా కమలం వైపే చూస్తున్నారు

- కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును కోరుకుంటున్నారు
- బిజెపి కార్యవర్గ సభ్యులు ఎం రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉన్నారన్నారని బిజెపి కార్యవర్గ సభ్యులు ఎం రవి కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లో కృష్ణవేణి నగర్, శ్రీరామ నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని రవి కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ మేరకు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భారతీయ పార్టీ సీనియర్ నాయకులు రామరాజు, నవీన్ గౌడ్, అరుణ్ కుమార్ శేషయ్య,వెలగల శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్,వీరాచారి,సునీల్ రెడ్డి, సీతా రామరాజు,శ్రీనివాస్. సైదులు, ఎం.కె.దేవ్, వెంకట్, వీరు యాదవ్,నాగరాజ్, బాలకృష్ణ,బాలాజీ,కృష్ణ,సిద్ది నరేష్, సైదమ్మ ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

- అన్ని వర్గాల ప్రజల అభివృదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, విశాలభారతి :**కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా,చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి లో భాగమవ్వడానికి,తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చేవెళ్ల ప్రాంతపు సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా, వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా మీ ముందుకు వస్తున్న డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆదిత్య నగర్ బస్తీలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ నెల 13 న ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టిందని, శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని అన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,ఆదిత్య నగర్ కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ గుర్తుకే ఓటేద్దాం

- ఎంసీపీఐ (యు )పార్టీనే గెలిపిద్దాం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన (బిఎల్ఎఫ్) ఎంసిపిఐ (యు)అభ్యర్థి వనం సుధాకర్ గెలుపుకై మద్దతుగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ అహమ్మద్ నగర్ లో ఎంసీపీఐ (యు )పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటికి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రచారం చేస్తున్నారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు తాండ్ర కళావతి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంసీపీ ఐ (యు) అభ్యర్థి కామ్రేడ్ వనం సుధాకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడి ఈ 15 సంవత్సరాలలో ప్రజల ఓట్ల ద్వారా గెలిచి తమ స్వార్థ ప్రయోజనాలకు పదవులను అనుభవించి చేవెళ్ల అభివృద్ధిని మేడిపండు చందంగా మార్చారన్నారు. దీన్ని ఫలితంగా విద్య,వైద్యం అందలేని వారు, రాజ్యాంగ హక్కులు పొందలేని వారు, ఉపాధి, ఉద్యోగ భద్రత లేని వారు,నిత్యం పెరుగుతున్న ధరలను ఎదుర్కోలేని పేద, మధ్య తరగతి ప్రజలు దుర్భర జీవితాలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.వీటికి కారణం ఈ దేశాన్ని పరిపాలించిన మతోన్మాద బిజెపి, రాష్ట్ర అభివృద్ధి పేరుతో కల్లబొల్లి మాటలు చెప్పిన బిఆర్ఎస్ పార్టీ లే అన్నారు. ప్రజల పైన ఆర్థిక భారాలు మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద, అవకాశవాద,కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను అవలంబించే బిజెపి,బిఆర్ ఎస్,కాంగ్రెస్ పార్టీలను చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఓడించాలని,శ్రామిక, పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ వారి శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న అలాగే బహుజన ప్రజానీకానికి సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరగాలని ప్రజల మధ్య పని చేస్తున్న ఎంసిపిఐ (యు ) అభ్యర్థి అయిన కామ్రేడ్ వనం సుధాకర్ గారి కంప్యూటర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజల ను ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్,ఏఐఎఫ్డి డబ్ల్యు రాష్ట్ర నాయకులు పి.భాగ్యమ్మ,గూడ లావణ్య,బి. విమల, మియాపూర్ డివిజన్ నాయకులు డి చందర్, కె రాజు, పార్టీ స్థానిక నాయకులు శ్రీలత, నరసింహ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# గడపగడపకు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

- మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన ప్రచారం.



**మేడిపల్లి,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 14 వ డివిజన్ 15 వ డివిజన్ మల్కాజ్గిరి పార్లమెంటు BRS పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ జెడ్పిటిసి ఘట్కేసర్ మండల్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ BRS సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్ ఇన్చార్జి రవి ముదిరాజ్ పి విష్ణు నర్సింగ్ నాయక్ కాలూరి చందర్ ర్ రమేష్ జమాల్ శంకర్ లాల్ శ్రీనివాస్ చింటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోదీ పగటి కలలుకంటున్నారు

**బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



ఒడిశాలోని బీజేడీ ప్రభుత్వం మే 4వ తేదీతో ముగుస్తుందని.. అనంతరం రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువు తీరుతుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలపై ఒడిశా ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తనదైన శైలిలో స్పందించారు. ప్రధాని మోదీ పగటి కలలు కంటున్నారని ఆయన పేర్కొన్నారు.అందుకు సంబంధించిన వీడియో.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. సీఎం నవీన్ పట్నాయక్‌తో అత్యంత సన్నిహితుడు వీకే పాండ్యన్.. ఈ వీడియోను విడుదల చేశారు. అందులో సీఎం నవీన్ పట్నాయిక్ మోదీ.. పగటి కలలు కంటున్నారంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు జూన్ 9వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి 1.30 గంటల మధ్య నవీన్ పట్నాయక్.. ఒడిశా ముఖ్యమంత్రిగా వరుసగా ఆరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పాండ్యన్ స్పష్టం చేయడం గమనార్హం. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. వీటితో పాటు ఒడిశా అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ క్రమంలో సోమవారం ఒడిశాలోని బెహ్రాంపుర్‌లో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులోభాగంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేడీ ప్రభుత్వానికి జూన్ 4వ తేదీతో కాలం తీరుపోతుందన్నారు. అనంతరం ఒడిశాలో నూతన బీజేపీ ప్రభుత్వం కొలువు తీరనుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు జూన్ 6వ తేదీన ఒడిశా ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తామని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే జూన్ 10వ తేదీన భువనేశ్వర్‌లో ముఖ్యమంత్రిగా నిర్ణయించిన వ్యక్తి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఒడిశాలో సారవంతమైన భూమి, ఖనిజ వనరులు, సముద్ర తీర ప్రాంతం, బరంపురం వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నాయన్నారు. అలాంటి ఒడిశా రాష్ట్రం పేదరికంగా మగ్గిపోవడానికి కారణం ఎవరంటూ ప్రజలను ఈ సందర్భంగా మోదీ ప్రశ్నించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ, బీజేడీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఒడిశాను 50 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ పాలిస్తే.. మరో 25 ఏళ్ల పాటు బీజేడీ పాలించిందని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# మెరుగైన పిఆర్సి ఇవ్వాలి

**టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్**



**హైదరాబాద్,విశాలభారతి:**

కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి మెరుగైన పిఆర్సి ఇవ్వాలని టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం పిఆర్సి 2023 కమిటీ చైర్మన్ శివ శంకర్ సభ్యులను జగదీశ్వర్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎత్తివేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసి అన్ని ప్రైవేటు ఆసుపత్రిలో హెల్త్ కార్డులను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనేక సమస్యలను పిఆర్సి కమిటీకి తీసుకెళ్లామని వారు కూడా స్థానికులంగా స్పందించారని అతి త్వరలో పరిష్కరించబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబ్, కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ, కొండల్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూటకో పెళ్లి చేసుకునే చరిత్ర వారిది కాదు

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొప్పు బాష**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



అద్దంకి దయాకర్ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా పై విమర్శలు చేవారని, నీలా పూటకో పెళ్లి చేసుకునే చరిత్ర వారిది కాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొప్పు బాష ఘాటు విమర్శలు చేశారు. అద్దంకి దయాకర్ మద్యం సేవించి, డ్రగ్స్ తీసుకుని మాట్లాడినట్లు ఉందని, సీతారాముల చరిత్ర, దేశ చరిత్ర అద్దంకి దయాకర్ కు తెలిసినట్లు లేదని కొప్పు బాష విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు అద్దంకి దయాకర్ హిందువా..క్రిస్టియనా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హిందువులను తిట్టమని చెప్పారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై హిందూ సమాజమంతా ఆలోచన చేయాలని కోరారు. అద్దంకి నిత్యం దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టాలని అద్దంకి దయాకర్ తో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాట్లాడించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఇటలీ యూనివర్శిటీ నుంచి వచ్చిన వారికు భారతదేశ చరిత్ర ఏం తెలుసని విమర్శలు గుప్పించారు. అద్దంకి దయాకర్ అమ్మను, భార్యను ప్రేమించడని అర్థమైందని పేర్కొన్నారు. అద్దంకి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పూర్తి బాధ్యత వహించాలని, ఆయన్ను కోమటిరెడ్డి సోదరులే భరించలేదని, ఇక హిందూ సమాజం ఏం భరిస్తుందని కొప్పు బాష చురకలంటించారు.



# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం

- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి,విశాలభారతి :**బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్ బి డివిజన్లోని వసంత్ నగర్ లో సోమవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని, బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, అందుకునే ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారని కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ముఖ్యంగా కేపిహెచ్బి డివిజన్ నుంచి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత తమదేని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, రాజేష్, పాతూరి గోపి, వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, కట్టా నరసింగ రావు, ప్రతాప్, ప్రేమనంద్ గౌడ్, రాజు, గణేష్ నాయక్, త్రినాథ్, మెహబూబ్, రాజా వెంకటరావు, రాంధన్ నాయక్, తిరుపతి, పెద్ది రాజు, భారతి, భవాని, లత, రమాదేవి, మల్లికాంబ, విజయ, హేమ, కృష్ణకుమారి, పద్మా రెడ్డి, పద్మవతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, బేగం, స్వరూప, జాన్ బీ, నగీన, సైరాబాను, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరణ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ నిరాకరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన కోర్టు తీర్పునిచ్చింది. ప్రస్తుతం కవిత తిహాడ్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని, మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు అర్హత ఉందని కవిత బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఆధారాలు లేకుండానే కవితను అరెస్టు చేశారని ఆమె తరపు న్యాయవాది రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు వినిపించారు. అరెస్టుకు సరైన కారణాలు లేవని వివరించారు. మరోవైపు సీబీఐ, ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కవితకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆమె బయటకు వస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. మద్యం కేసులో కవితే కీలక సూత్రధారి, పాత్రధారి అని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానానికి తెలిపింది. ఇరువైపుల వాదనలు విన్న సీబీఐ ప్రత్యేక కోర్టు కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉన్న ఆమె, తనకు సీబీఐ, ఈడీ కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ కోర్టులో వేర్వేరుగా పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవలే ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. మరోవైపు ఢిల్లీ మద్యం వ్యవహారంపై సీబీఐ నమోదు చేసిన కేసులో బెయిల్ కోసం కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 2న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. అనంతరం ఈనెల 6న తీర్పు ఇస్తామని కోర్టు తెలిపింది. అలా ఈడీ, సీబీఐ రెండు బెయిల్ పిటిషన్లపై 6వ తేదీనే తుది ఉత్తర్వులు ఇస్తామని పేర్కొంది. ఈ క్రమంలోనే సోమవారం బెయిల్ పిటిషన్ తిరస్కరిస్తూ తీర్పు వెల్లడించింది.

# కాంగ్రెస్‌లో కుమ్ములాట

**గాంధీ భవన్ సాక్షిగా దాడి**

**విశాలభారతి,హైదరాబాద్ బ్యూరో :**



కాంగ్రెస్ లో వర్గ పోరు ఇంకా కొనసాగుతోంది.ఓవర్గం నేత, మరో వర్గం నేతపైన దాడులు చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. గాంధీభవన్ సాక్షిగా హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న సందర్భంలో ఈ దాడి చోటు చేసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకవైపు సమావేశం జరుగుటుండగానే ఓ యువకుడు లేచా ఇంకో యువకుడి పై దాడిచేశాడు. దీనితో అందరు ఉలిక్కి పడ్డారు.దాడికి పాల్పడిన వారు అక్బర్ అనే నాయకుడి అనుచరులని అనుమానం.కాగా ఎంపీ అభ్యర్థి సమీర్ సంఘటన స్థలం నుంచి వెళ్లిపోయారు. అసలు దాడికి గల కారణాలు మాత్రం ఏంటో తెలియలేదు. ఎంపీ అభ్యర్థి ఎంపిక పై కాంగ్రెస్ లో మొదటినుంచి నేతల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. మొదట ఫెరోజ్ ఖాన్ కు టికెట్ ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. కానీ ఆయనకు టికెట్ ఇవ్వకుండా మరో మహిళకు టికెట్ ఇస్తారని వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఇద్దరినీ కాదని సమీర్ కు టికెట్ ఇవ్వడంతో నేతలు అందరు కూల్ గా తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ పార్లమెంట్ పరిధి నేతల సమావేశం నిర్వహించగా అసిఫ్ నగర్ కు చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మాట్లాడుతున్న సమయంలోనే కొందరు లేచి మరో వర్గం వారిపై చేయి చేసుకున్నారు. ఇరువర్గాల మధ్య మాటలు యుద్ధం సాగింది. కొందరు నేతలు సమావేశ మందిరం నుంచి బయటకు వచ్చి నినాదాలు చేశారు.అక్బర్ కు మద్దతు తెలిపారు.ఎంపీ అభ్యర్థి సమీర్ అతని అనుచరులు మాత్రం అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న హైదరాబాద్ పార్లమెంట్ పరిధి కాంగ్రెస్ లో మాత్రం వర్గపోరు తగ్గలేదు. ఈ వర్గపోరు ఎన్నికల పై తీవ్ర ప్రభావం చూపుతుందా? లేదా అన్నది ఎన్నికల ఫలితాలు చెప్పనుంది. రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ఈ వర్గాపోరుకు చెక్ పెట్టకపోతే నష్టం తప్పదు..ఏం చేస్తారో కాలమే సమాధానం చెప్పనుంది

# ఈఏపీసెట్‌కు సర్వం సిద్ధం

- 3,54,803 లక్షల మంది దరఖాస్తులు
- 216 మంది అబ్జర్వర్ల నియామకం

**విశాలభారతి,హైదరాబాద్ :**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ ఈఏపీసెట్ పరీక్షకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కాగా 11వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలను ఆన్ లైన్ విధానంలో నిర్వహిస్తున్నారు. కాగా ఈఏపీసెట్ కు 3,54,803 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 7, 8 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా 1,00,260 మంది విద్యార్థులు అప్లికేషన్ చేసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 135 ఎగ్జామ్ సెంటర్లు ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా ఈనెల 9, 10, 11 తేదీల్లో జరిగే ఇంజినీరింగ్ విభాగానకి 2,54,543 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా వీరి కోసం 166 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఫస్ట్ సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ సెకండ్ సెషన్ ఎగ్జామ్ జరగనుంది. ఈ పరీక్షకు నిమిషం నిబంధన అమలు చేయనున్నారు. నిర్ణీత సమయానికి నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించబోమని అధికారులు ప్రకటించారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంటన్నర ముందే కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. విద్యార్థులకు బయోమెట్రిక్ తో పాటు తొలిసారిగా ఫేసియల్ రికగ్నైజేషన్ ద్వారా అటెండెన్స్ తీసుకోనున్నారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లను అనుమతి లేదని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు 216 మంది అబ్జర్వర్లను నియమించినట్లు అధికారులు చెప్పారు.



# ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**మరిపెడ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఉండగా ఉంటుందని మహబూబాద్ పార్లమెంట్ సన్నాక సమావేశంలో భాగంగా గిరిపురం గ్రామపంచాయతీలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందుతున్నారని భీమ వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఇచ్చిన మెజార్టీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీని గిరిపురం గ్రామపంచాయతీలో ఇస్తారని నమ్మకం నాకు ఉందని. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క కార్యకర్తకి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీ అమలుపరచడం జరిగిందని. ప్రతి ఒక్క రైతు బిడ్డకు ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ మన ప్రభుత్వం తప్పకుండా మాఫీ చేస్తుందని రైతు సోదరులందరికీ ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, గుగులోత్ రవి నాయక్, మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్. ఈ కార్యక్రమంలో గిరిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండయ్య, ఉపాధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి మైసయ్య, సోందు, సైదులు, పట్ల వెంకన్న, హథిరాం, నారాయణ, సాలయ్య, బెల్లి వీరన్న, పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆలూరు ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలి



**ఆర్మూర్, విశాల భారతి** ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహించాల్సిన ఆలూరు ఎమ్మార్వో లంచం ఇస్తేనే పని జరుగుతుందని తన కార్యాలయానికి పని నిమిత్తం వచ్చిన వారి నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడే దుశ్చర్యను ఉన్నతాధికారుల స్పందన తీరు ఆశ్చర్యపరుస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఆర్డీవో ఆలూరు ఎమ్మార్వో నరేష్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. ఆలూరు ఎమ్మార్వోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు మాత్రం శూన్యంగా కనబడుతున్నాయి. ప్రభుత్వ విధి నిర్వహణలో కింది స్థాయి అధికారులపై మాత్రమే చర్యలు ఉంటాయా.. ఓ ఎమ్మార్వో అక్రమ వసూళ్లకు పాల్పడిన ఆ అధికారిపై చర్యలు మాత్రం ఉండవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంతటి తతంగం జరిగిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఉన్నతాధికారుల తీరును ప్రజలు విమర్శిస్తున్నారు. పనికి రేటు కట్టే ఎమ్మార్వో పై ఏ మాత్రం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## మృతుని కుటుంబానికి ఉమ్మడి గోపి ఆర్థిక సాయం

**ఇందల్వాయి విశాల భారతి,:** గౌరారం గ్రామానికి చెందిన సంపంగి మహేందర్ సర్పల్లి తండా వద్ద ద్విచ్రవాహనంపై వెళ్తూ చెట్టు కు ఢీకొని మృతి చెందడం జరిగిందీ. వెంటనే విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి వారి కుటుంబానికి 10000పది వేయిల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికీ బరోసా ఇవ్వడం జరిగింది. ఇందులో ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ గోదా స్వామి, తోగారి సాయిలు, బొల్లారం చిన్న గంగారాం,ముద్దంగుల రాజమల్లు, కొమ్మురైయ్య,గోగుల సాయిలు, ఒడ్డె బలయ్య, మరియు గ్రామస్తులు ఉన్నారు.



## చిన్నారెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కు ఆకర్షితులై తమ వంతు కృషి చేస్తామంటూ బిఆర్ఎస్ పార్టీ నుంచి భారీగా చేరికలు జరిగాయి. సోమవారం వనపర్తి మండలములోని కడుకుండ్ల గ్రామంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యం లో భాగంగా ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పాల్గొన్నారు. దశబ్ధ కాలంగా దళిత రిజర్వేషన్ పోరాట సమితి, బిఆర్ఎస్ లో పనిచేసిన కోళ్ల వెంకటేష్ , బీఎస్పీ పార్టీలో పనిచేసిన చెన్న రాములు , నాగవరం వెంకటేశ్వర్లు రవి ప్రసాద్ లు చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ... అందరు సమన్వయంతో పనిచేసి రేపు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే మన ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐపిసి జిల్లెల్ల ఆదిత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మాజీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్, నందిమల్ల యాదయ్య, రాజేశ్వర్ రెడ్డి, దేవన్న యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెషనల్ కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

**వనపర్తి విశాల భారతి** పట్టణ కేంద్రంలో ఓ ప్రైవేట్ మినీ హాల్ లో జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెషనల్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం.డి. బాబా వహించగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ...నిరుద్యోగ యువతకు ప్రొఫెషనల్ కాంగ్రెస్ మినిస్ట్రీస్తో ఎంతోగాను ఉపయోగపడుతుంది అని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుద్యోగులకు యువతకు విద్యా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అని తెలియజేశారు. బిజెపి కేంద్రలో ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఏ విధంగా మోసం చేసిందో డిజిటల్ స్క్రీన్ ద్వారా నిరుద్యోగులకు యువతకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ...కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే ప్రతి ఒక్క ఎంపీ గెలవాలని తెలిపారు. నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజకీయ భీష్ముడు మల్లు రవిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ప్రొఫెషనల్ కాంగ్రెస్ మేనిఫెస్టో ను విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నేషనల్ స్టేట్ టిమ్ నావికా హార్సె,నేషనల్ రీచార్జ్ టీం,రాహుల్ రెడ్డి స్టేట్ వారు రూం ఇన్చార్జి,ఇర్ఫాన్ చాప్టర్ ప్రెసిడెంట్,కార్తీక్ రెడ్డి మల్కాజిగిరి చాప్టర్ ప్రెసిడెంట్ , ఏఐపిసి జిల్లా కోఆర్డినేటర్ నాగిరెడ్డి వంశి తదితరులు పాల్గొన్నారు.



## చేతి గుర్తుకు ఓటు వేయండి

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని చిమ్రజ్ పల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. చేతి గుర్తుకు ఓటు వేస్తే అధికారంలోకి రాగానే ఉపాధి హామీ రోజువారి కూలీ 400 రూపాయలను పెంచుతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిలా అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

- ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్



**వనపర్తి విశాల భారతి:** అధికారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా అబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు అడగనని, నిజాలు మాత్రమే ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం వనపర్తి లోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గురుకులాల కార్యదర్శిగా కేసీఆర్ ప్రోత్సాహంతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దానని తెలిపారు. గురుకులాల్లో చదివిన విద్యార్థులు పైలట్లుగా, ఇంజనీర్లుగా, నౌకలు నడిపే కెప్టెన్లుగా తయారు చేశానని తెలిపారు. బిజెపి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, రాజ్యాంగం రద్దవుతుందని అన్నారు. మణిపూర్ లో మహిళలపై దాడి చేసి నగ్నంగా ఊరేగించిన చరిత్ర బీజేపీదని విమర్శించారు. మాదిగల ఆత్మీయ సభ ఏ కులానికి కూడా వ్యతిరేకం కాదన్న ఆయన మాదిగలంతా రాజకీయంగా ఏకమై రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేసి, చట్టసభల్లోకి అడిగిడాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యల పై పార్లమెంటులో గలం విప్పి, దశాబ్దాలుగా నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

**మల్లు రవిని ఓడించాలి:మాజీ మంత్రి సింగిరెడ్డి**

నాగర్ కర్నూల్ ప్రాంతంలో స్థానికేతరులు ఎంపీగా పోటీ చేస్తే ప్రజలు గెలిపించారని అన్నారు. ఖమ్మంకు చెందిన మల్లు అనంత రాములు, మల్లు రవిని రెండు సార్లు ఎంపీగా,నంది ఎల్లయ్యను ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. స్థానికుడు తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ఇసుకలో అక్షరాలు దిద్దిన విద్యావంతుడు, పేద ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలిన ప్రవీణ్ కుమార్ ను కుల, మతలకు అతీతంగా ఎంపీగా గెలిపించాలని కోరారు. మాదిగలంతా ఏకగ్రీవంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

**ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలి:**

గురుకులాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించి లక్షలాదిమంది ఉన్నతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపై ఉందని అన్నారు. ఆయన ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి హామీ కల్పిస్తారని అన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ రంగినేని అభిలాష్ రావు, మాదిగ ఐక్య వేదిక నాయకులు నాయకులు మంగి విజయ్, గోవర్ధన్, గాయకుడు గిద్దె రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## చదువే సమాజాన్ని మార్చేది..

- ఘనంగా సాహూ 102 వ వర్ధంతి

**వనపర్తి విశాల భారతి:** జిల్లా కేంద్రంలోని జై భీమ్ సేవా సంస్థ భవనంలో ఛత్రపతి సాహు మహారాజ్ 102 వర్ధంతి నీ టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ.. భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్తంభం ఛత్రపతి వీర శివాజీ మునిమనుమడు ఛత్రపతి సాహు మహారాజ్ మొట్టమొదటిసారిగా కొల్హాపూర్ సంస్థానంలో రిజర్వేషన్ ప్రవేశపెట్టిన సాహుమహారాజ్ సామాన్య ప్రజల కోసం జమిందార్ విదనని పరిత్యజించిన ఛత్రపతి నిమ్నకులాల హక్కుల కోసం తన సంస్థానంలో 1909వ సంవత్సరంలో రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన ఆదర్శప్రాయుడు అన్నారు. తన రాజ్యంలో మొట్టమొదటిసారిగా జనాభా దామాషా ప్రకారం దళిత బహుజన వర్గాలు 50% రిజర్వేషన్ రిజర్వేషన్ పితామహుడు సాహు మహారాజ్ తన రాజ్యంలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సహించలేని సాహూ తన ప్రైవేట్ సెక్రటరీ ఉద్యోగానికి ఒక జైనుడిని ఎంపిక చేశారు అన్నారు. అణ గారిన వర్గాల కు స్కూల్ హాస్టల్ విద్యను ప్రారంభించి జ్ఞానాన్ని ప్రసాదించిన ఉన్నతమైన వ్యక్తి ఛత్రపతి సాహుమహారాజ్. 1909 వ సంవత్సరము దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక దినం సాహుమహారాజ్ ప్రభుత్వం ఎవరి జనాభా ఎంతో వారికి కొంత వాటా కల్పించి దేశ రాజు తన రాజ్యంలో 50శాతం రిజర్వేషన్లు ప్రకటించిన సంగీత సాహిత్య నాట్య గేయాలకు ప్రోత్సహించాడు. అందరూ చదవాలి అందరూ ఎదగాలి మన రాజ్యాన్ని మనమే ఏలాలి అందుకోసం దళిత బహుజనులు అందరూ కూడా మహనీయుల అడుగుజాడలో రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూ గిరిరాజా చారి, జిల్లా ఎస్ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు గందం నాగరాజు, జై భీమ్ సేవా సంస్థ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు సోమవారం రూరల్ ఎమ్మెల్యే, డీసీసీ కార్యదర్శి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, జగన్, గౌస్, చంద్ర గౌడ్ ,సంతోష్ ,బుచ్చన్న , రాంసింగ్,జీవన్, కిషోర్ గౌడ్, మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఫోన్ ట్యాపింగ్ దొంగలు కేసీఆర్, కేటీఆర్

- బండి సంజయ్ కుమార్

**భీమదేవరపల్లి విశాల భారతి** ఫోన్ ట్యాపింగ్ లో దొరికిన దొంగలు కేసీఆర్, కేటీఆర్ అని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. మండలంలోని ముల్కనూరులో సోమవారం హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ పై ఎందుకు విచారణ జరపడం లేదని, నిజాలు తెలిసినా వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై తనను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వార్ రూమ్ ఏర్పాటు చేసుకుని తమ ఫోన్లను ట్యాప్ చేసినట్లు నిందితుడైన ప్రణీత్ రావు చెప్పాడన్నారు. కేసీఆర్ చెబితేనే ఫోన్లను ట్యాప్ చేశామని రాధకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించాడన్నారు. ఇంత స్పష్టమైన ఆధారాలున్నా కేసీఆర్, కేటీఆర్ ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి లేడు ఆ పార్టీలో దేశాన్ని రక్షించే నాయకుడు ఎవరు అని ప్రశ్నించారు. అనంతరం బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ ల నుండి మాజీ తాజా సర్పంచులు, ఎంపిటిసిలు వార్డు మెంబర్లు బిజెపి లోకి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఇనుగల పెద్ద రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, గుజ్జ సత్య నారాయణ, రామ్ గోపాల్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు హాజరయ్యారు.

## పార్టీ కార్యకర్తల సహకారంతో ఘన విజయం సాధిస్తాం

- తూడి శ్రీనివాస్ రెడ్డి



**వనపర్తి విశాల భారతి :** ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మండల కార్యకర్తలు,నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఘన విజయం సాధిస్తామని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం పెద్దమందడి మండలంలో సమావేశమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల సమన్వయకర్తగా తూడి శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కార్యకర్తల సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అండదండలతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలకు ఏ అవసరమున్న అందుబాటులో ఉండి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, సింగిల్‌విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

**భీమదేవరపల్లి విశాల భారతి** విద్వేష, విభజన రాజకీయాలు చేస్తున్న పార్టీలను ఓడించి ప్రజాస్వామ్యన్ని పరిరక్షించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. టీఎస్ డీఎఫ్ ఆధ్వర్యంలో 10 పార్లమెంట్ నియోజకవర్గాల్లో చేపట్టిన బస్సు యాత్ర ఆరవ రోజు సోమవారం మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లుగా కేంద్రంలో మోడీ చేసిన పనులు చెప్పాల్సింది పోయి ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను ప్రజాస్వామ్యాన్ని బహిరంగంగానే అపహాస్యం చేస్తున్న రాజకీయ పార్టీలను ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ యాత్రలో ప్రొఫెసర్లు లక్ష్మీనారాయణ పద్మజ యదలపురం తిరుపతి మంతెన రామదాసు సామాజిక కార్యకర్త గోవర్ధన్ హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పైన ప్రత్యేక దృష్టి - యస్.పి



**నల్లగొండ, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా యస్.పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏడు కంపెనీల కేంద్ర బలగాలు, 2600 మంది జిల్లా సిబ్బందితో ఎన్నికల నిర్వహణ పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1677 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో 313 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయని సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారిస్తు ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది,కేంద్ర సాయుధ బలగాలు కలిసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకు నేందుకు ప్రజల్లో భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ చైతన్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద 7 కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

## భారీగా నగదు పట్టివేత

- ఒక లక్ష ఇరవై ఎనిమిది వేలు సీజ్
- హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్



**సైదాపూర్, విశాల భారతి** లోకసభ ఎన్నికల కోడ్ కూడా అమలులో ఉన్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా ఈ తనిఖీల్లో ఒక లక్ష ఇరవై ఎనిమిది వెయ్యిలు పట్టుపడ్డాయి. హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల కోడ్ అమలో ఉన్న నేపథ్యంలో సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పాటు పోలీస్ సిబ్బంది ఎలాబొతరం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. బెజ్జంకి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి టూ వీలర్ ను తనిఖీ చేయగా ఎలాంటి ఆధారం లేకుండా క్యారీ చేస్తున్న 1,28,000 రూపాయల నగదు పోలీసుల తనిఖీల్లో బయటపడ్డాయి. ఈ నగదును పోలీసులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలకు విరుద్ధంగా నగదును తీసుకువెళ్లొద్దని చెప్పారు. 50,000 రూపాయల నగదు మాత్రమే తీసుకువెళ్లే అవకాశం ఉందని వివరించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## కవితమ్మ గెలుపుకై కార్యకర్తలు కదం తొక్కాలి

- పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బిఆర్ఎస్ పార్టీ తోనే మానుకోట అభివృద్ధి సాధ్యం
- బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుగులోత్ ప్రకాష్ నాయక్



**కురవి ,విశాలభారతి:** మండలం బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ ప్రకాష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుగులోత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తోనే మానుకోట అభివృద్ధి సాధ్యమని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కవితమ్మ గెలుపుకై సైనికుల పని చేసి కవితమ్మను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్త పైన ఉందని అన్నారు. మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం ఎగిరేందుకు ప్రతి కార్యకర్త కదంతో కలిసిన అవసరం ఉన్నదని కార్యకర్తలకు కోరారు. గతంలో ఎంపీ మాలోత్ కవితమ్మ చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త ఓటరు కవితమ్మ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**రామన్నపేట, విశాలభారతి:** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేయాలని రామన్నపేట పట్టణం లోని ఎంప్లాయిస్, పద్మశాలి ,మైనార్టీ కాలనీ లు ఇంటింటి ప్రచారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది నకిరేకల్ నియోజకవర్గ సమన్వయకర్త సూరం దినేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తదని చేనేత కార్మికులకు బిజెపి ప్రభుత్వం పదేళ్లలో చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వలేదని వారన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది సంక్షేమ పథకాలు ఇస్తుంది వారన్నారు ముస్లిం మైనార్టీ సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకు ప్రతి ముస్లిం మైనార్టీలు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా మన పేద ముస్లింలకు ఎంతోమందికి డాక్టర్లు ఇంజనీర్లు అయ్యారని గుర్తు చేశారు కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని తొమ్మిది ఏళ్లు ముస్లిం మైనార్టీల కి ఇచ్చిన హామీని నెరవేర్చలేదని పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు ఈ ప్రచారంలో మాజీ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్ ,ఎంపీటీసీ లు మొహమ్మద్ రెహాన్ ,వనం హర్షిని చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ ,జెల్ల వెంకటేశం ,మహమ్మద్ నాసర్ ,వనం విటల్, వనం నరసింహ ,సాల్వేర్ లింగం తదితరులు పాల్గొన్నారు




## ఓబి కార్మికుల సమస్యలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

- జెబిసిసిఐ వేతనాలు అమలు చేయాలి ఐఎఫ్టియు

**మణుగూరు, విశాలభారతి :** గత రెండు రోజులుగా మణుగూరులో సమ్మె చేస్తున్న ఓబి కార్మికుల సమస్యలను ఆయా కంపెనీల మేనేజ్మెంట్లు కార్మికులు సమన్వయంతో పరిష్కరించుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాదు, మిడిదొడ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మణుగూరు ఓసీలలో పనిచేస్తున్న కార్మికులు సమ్మెకు ఐ ఎఫ్ టి యు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మద్దతు సమావేశాలలో

డి ప్రసాద్, మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా ఓబీ లలో వారి వేతనాల కోసం కార్మికుల సమస్యల గురించి మండుతున్న ఎండల గురించి,స్థానిక స్థానికేతర ఉద్యోగాల గురించి సమ్మె చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించవలసిన బాధ్యత ఆయా కంపెనీల మేనేజ్మెంట్ మీదనే ఉందని అయినవారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమ్మెకు తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల కంపెనీలు ఇక్కడ మకాం వేసి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని వారన్నారు. గతంలో చేసిన అగ్రిమెంట్ ని ఈసారి కూడా చేయమని అడుగుతున్నారు. అలా కాకుండా ఈసారి గతం కంటే తక్కువ చేస్తామంటే చరిత్రలో ఎక్కడైనా ఇలాంటి ఒప్పందం ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా మేనేజ్మెంట్లు స్పందించి కార్మికులతో, కార్మిక సంఘాలతో ప్రజా ప్రతినిధుల సమక్షంలో చర్చలు జరిపి గతం కంటే మెరుగైన ఒప్పందం చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని జెబిసిసిఐ వేతనాలపై ప్రయత్నం చేయాలని వారి సందర్భంగా తెలియజేశారు. ప్రపంచానికే వెల్తురునిచ్చే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఓబీ కార్మికుల జీవితాలు చీకటిమయం అవుతున్నాయని వారి జీవితం అర్ధాకలితో అలమటిస్తుందని వారన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు సంపూర్ణ మద్దతు ఉంటుందని సమస్యలు పరిష్కారం కాకపోతే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఐఎఫ్ టి యు భవిష్యత్తు కార్యక్రమం రూపొందించుకొని పోరాటం నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు ఐ ఎఫ్ టి యు నాయకులు గౌని నాగేశ్వరరావు, పావురాల లాలయ్య, శ్రీనివాసు, మల్లయ్య, గోపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల విశాలభారతి:** గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకవరం నరసింహా రెడ్డి,మాజీ సర్పంచ్ తీగల సోమయ్య,బట్ట అంజయ్య,తీగల వెంకన్న, మున్పహాడ్ చెందిన పళ్ళ శేఖర్ రెడ్డి,దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో గెలుపొందేలా ప్రతీ కార్యకర్త కృషిచేయాలని తెలిపారు.వారి వెంట దేవరుప్పుల మండల నాయకులు ఓడపల్లి రవీందర్,రెడ్డి రాజుల రమేష్,మోలుగూరి రమేష్, బోనగిరి యాకస్వామి, తదితరులున్నారు.

# ఎర్ర పూల తోటలా మారిన రామన్నపేట

- సిపియం అభ్యర్థి జహాంగీర్ గెలుపు కోసం కథం తొక్కిన కార్యకర్తలు
- మండల కేంద్రంలో సిపియం బారీ రోడ్ షో
- పేదల కష్టం తెలిసిన కమ్యూనిస్టు జహాంగీర్
- సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర భద్రం



**రామన్నపేట, విశాలభారతి**: పేదల కష్టం తెలిసిన నిబద్ధతగల నాయకుడు జహాంగీర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ సిపియం ఆద్వర్యంలో బారీ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ప్రజానాట్యమండలి కళాకారుల డప్పు,కోలాటం కళారూపాలతో ఆటాపాటలతో ఉత్సాహపూరితంగా జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ దేశంలో ప్రత్యేకమైన పరిస్థితుల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.దేశంలో పాలన కొనసాగించిన బిజెపి ఫాసిస్టు విధానాలను అవలంబిస్తూ దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్ర పన్నుతుందన్నారు. మమ్మల్ని గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే చెప్పడం దేశం ప్రమాదంలోకి వెలుతుందనటానికి దిక్సూచి అన్నారు. బిజేపియేతర ప్రభుత్వాలను రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకుని బయభ్రాంతులకు గురిచేస్తూ జైళ్ళకు పంపుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూందన్నారు. బిజెపి ప్రమాదాన్ని ప్రజలు పసిగట్టకపోతే దేశం అందకారంలోకి పోతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజలను అందకారంలోకి నేడుతుందన్నారు. మతం పేరుతో ప్రజల మద్య వైషమ్యాలు రేపుతు మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుంది.రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలతో ఆదాని,అంబానిలకు దేశ సంపదను దారాదత్తం చేస్తుంది. ప్రజా వ్యతిరేక విధానాలుఅవలంబించే బిజేపిని ఎండగట్టేందుకు ప్రస్తుతం పార్లమెంటులో కమ్యూనిస్టుల అవసరం ఉన్నది. బిజేపిని నిలువరించే బాద్యత సిపియం భుజాలపై ఎత్తుకుందన్నారు. తెలంగాణ రాష్టంలో కమ్యూనిస్టుల ప్రాభల్యం ఉన్న భవనగిరి పార్లమెంటుకు గత 35 సం,ప్రజా ఉద్యమంలో ఉన్న జహాంగీర్ ను సిపియం అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది.నిస్వార్థంగా,నిజాయితీగా ప్రజల కోసం పని చేసే జహాంగీర్ ను డబ్బు సంచులతో వచ్చిన ఇతర అభ్యర్థులను ప్రజలు గమనించి ఓటు వేసి గెలిపించాలన్నారు.జహాంగిర్ గెలుపుతోనే రామన్నపేట ప్రాంత అభివృద్ధి గత దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనకబాటుకు గురవుతున్న రామన్నపేటను ఈ ప్రాంత సమస్యలు తెలిసిన జహాంగీర్ తోనే సాద్యం అని సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. గతంలో రామన్నపేట నియోజకవర్గంగా ఉండి అనేక డివిజనల్ ప్రభుత్వ ఆఫీసులు ఉన్నా ప్రస్తుతం ఒక్కొక్కటీ మాయం అవుతున్నాయన్నారు.ప్రభుత్వ ఆసపత్రి 50 సం. దాటి శిధిలావస్థకు చేరింది. ముప్పై మంది డాక్టర్లకు ముగ్గురు కూడా లేరు అనేక సమస్యలతో సతమతమవుతున్న ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే జహాంగీర్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి,పైళ్ళ ఆషయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి,కల్లూరి మల్లేషం,ఆనగంటి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు కూరెళ్ళ నర్సింహ్మాచారి,మామిడి వెంకట్ రెడ్డి అండాలు తదితరులు పాల్గొన్నారు.



## చదువును ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

- పిల్లలను చదివించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం
- టీటీడబ్ల్యూఆర్జెసి ప్రిన్సిపాల్ తోకల రాజా రామ్

**బూర్గంపాడు, విశాలభారతి** : విద్యార్థులు తమ చదువును ఇష్టపడి పట్టుదలతో చదివితే ఎంతటి కష్టసాధ్యమైన దానినైనా సుసాధ్యం చేయవచ్చునని ఏటూరు నాగారం టిటిడబ్ల్యూ ఆర్ జె సి ప్రిన్సిపాల్ తోకల రాజారామ్ అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపాడు లోని అంబేద్కర్ కాలనీలో ఏబీఆర్ యూత్ ఆధ్వర్యం లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదట, ద్వితీయ సంవ త్సరాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచి చదువుపట్ల ఏకాగ్రత పట్టుదల తో ముందుకు సాగాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. విద్యాభివృద్ధి తోనే దేశా భివృద్ధి సాధ్యమవుతుందని అయన అన్నారు. చదువులు నేర్పే ఉపాధ్యాయులు, గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదివించడంలో పట్టుదల కలిగి ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. చదువుతూనే విద్యార్థులకు దూరమైన భవిష్యత్తు ఉంటుందని, చదువులను మధ్యన ఆపి వేస్తే ముందుకు సాగటం కొంత కష్ట సాధ్యమేనని ఆయన తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పరిశీలన చేస్తూ తమ పిల్లల చదువులకు మంచి ఉన్నతమైన బాటలు వేస్తే ఎంతటి కష్ట సాధ్యమైన లక్ష్యాన్నైనా చేరుకోచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసు పాక పుల్లయ్య,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు,తోకల రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బోనగిరిలో గెలిచేది టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

- టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య

**నూతనకల్, విశాలభారతి:** చిలపకుంట్ల గ్రామంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశాను సారం టిఆర్ఎస్ పార్టీ బోనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ఇంటిటి ప్రచారం లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు మున్న మన యాదవ్ .ఈ సందర్భంగా బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం, తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ యమ మల్లేష్ కి అత్యధిక మెజార్టీ వస్తుంది అని హుజూర్ నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. ఓటర్లు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నీ మరిచిపోయిందని కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అంటూ ప్రజలే విసిగిపోయారని అన్నారు,ఆరు గ్యారెంటీలు పది హామీలు అమలు మరచిపోయిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే సరైన బుద్ధి చెప్తారని,అది కూడా ఎన్నో రోజులు లేదని అన్నారు. ఇంటింటి ప్రచారానికి వెళ్లిన తర్వాత ప్రజలే చెప్తున్నారని తమకు ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులైనా ఏటువంటి లబ్ది పొందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుగులోతు నర్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయలు గౌడ్,సీనియర్ నాయకులు బిక్కి బుచ్చయ్య,అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ గాజుల తిరుమల్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్,గాదుదుల లింగరాజ్,ఉపాధ్యక్షుడు వస్త్రం నాయక్, పాండు, మల్లికార్జున్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుదాం

- జన సమితి నేత వలికి గోవర్ధన్

**సూర్యాపేట, విశాలభారతి:** దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సిన ఆవశ్యకత, అవసరం ఉందని పార్లమెంట్ ఎన్నికల్లో జనసమితి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని తెలంగాణ జన సమితి సూర్యాపేట మండల కోఆర్డినేటర్ వలికి గోవర్ధన్ కోరారు. సోమవారం మండలం లోని యండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మద్దతుగాఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోకపోగా, ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించిందని విమర్శించారు , రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి, దేశంలో రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెబుతున్న బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలికి సోమయ్య, అండ్లపురి నాగరాజు, గడ్డం అప్పి, గంధమల్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## టేకుమట్లలో ఘనంగా సౌడమ్మ తల్లి దిష్టి పూజ

- ముఖ్య అతిథిగా హాజరైన బిఎస్పి రాష్ట్ర నాయకులు వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట, విశాలభారతి:** యాదవుల ఆరాధ్య దైవమైన సౌడమ్మ జాతరను పురస్కరించుకొని ముందస్తుగా సోమవారం సూర్యాపేట మండలంలోని టేకుమట్ల గ్రామంలో సౌడమ్మ దేవాలయం వద్ద యాదవులు తమ ఆచార సాంప్రదాయం ప్రకారం ఘనంగా దిష్టి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టే జానయ్యయాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దిష్టి పూజ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌడమ్మతల్లి జాతరకు చుట్టూ పది గ్రామాల ప్రజలు వచ్చి నిర్వహిస్తారని, ప్రతి రెండేండ్లకు ఒకసారి మూడు రోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని తల్లి దీవెనలతో యాదవులు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ నెల 19 నుండి ప్రారంభమయ్యే జాతరను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించే ఈ జాతరకు టేకుమట్ల, అనాజిపురం, పిల్లలమర్రి,ఉప్పలపహాడ్,

బాలెంల, రాయినిగూడెం, తదితర గ్రామాల యాదవ కులస్థులందరూ పాల్గొని తల్లి దీవెనలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో

వల్లాల సైదులు, ఉప్పుల సౌడయ్య, శంకర్, యాదవ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## గుంపులుగా చేరకుండా చూడాలి

- గ్రామాలపై, పోలింగ్ కేంద్రాల పై అవగాహన ఉండాలి
- రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా



**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు నల్గొండ పార్లమెంట్ పరిధి కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల రూట్ మొబైల్స్ నందు విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూం ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం నుండి ఎన్నికల ముగిసి మళ్ళీ స్ట్రాంగ్ రూం లకు చేరేవరకు రూట్ మొబైల్స్ సిబ్బంది చాలా అప్రమత్తంగా పని చేయాలని, గ్రామాల్లో పరిస్థితులు గమనిస్తూ ఈవీఎం లకు, ఎన్నికల సామాగ్రి, ఎన్నికల విధులు సిబ్బందికి పూర్తి భద్రత కల్పించడంలో రూట్ మొబైల్స్ సిబ్బందిది ప్రధానమైన భూమిక, ముఖ్యమైన పని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహణలో రూట్ మొబైల్స్ యొక్క పనిని, ప్రణాళికను సిబ్బందికి వివరించి సలహాలు అందించారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామాల్లో పరిస్థితులు అన్ని అవగాహన కలిగి ఉండాలి అని తెలిపినారు. అధికారులతో సమన్వయంతో పని చేయాలి పోలింగ్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న అధికారులు, సెక్టార్ అధికారుల ఫోన్ నంబర్స్ కలిగి ఉండాలని , ఎలాంటి సమస్య వచ్చినా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రజిత రెడ్డి, చరమంద రాజు, ఎలక్షన్ సెల్ సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బంది, రూట్ మొబైల్ సిబ్బంది ఉన్నారు.



## కంచర్ల కృష్ణారెడ్డి ని భారీ మెజారిటీ గెలిపించాపి

**పాలకీడు, విశాలభారతి:** మండలంలోని రావిపహాడ్ మరియు మహంకాళిగూడెం, జానపహాడ్ దర్గా, భవాని పురం గ్రామంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ఇంటిటి ప్రచారం లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి.ఈ సందర్భంగా బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి మాట్లడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం,హుజూర్నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలంలో కూడా బిఆర్ఎస్ పార్టీ కంచర్ల కృష్ణారెడ్డి కె మెజార్టీ వస్తుంది,హుజూర్ నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. ఓటర్లు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నీ మరిచిపోయిందని కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అంటూ ప్రజలే విసిగిపోయారని అన్నారు,ఆరు గ్యారెంటీలు పది హామీలు అమలు మరచిపోయిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే సరైన బుద్ధి చెప్తారని,అది కూడా ఎన్నో రోజులు లేదని అన్నారు,ఇంటింటి ప్రచారానికి వెళ్లిన తర్వాత ప్రజలే చెప్తున్నారని తమకు ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులైనా ఏటువంటి లబ్ది పొందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవీడు PACS చెర్మన్ సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతి నిది పసుపులేటి సైదులు, మండలపార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటరెడ్డి, మంద నాగయ్య, మండల యస్ టి సెల్ అధ్యక్షులు రామారావు గ్రామ శాఖ అధ్యక్షులు కాట వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ నంబూరి కృష్ణ రెడ్డి, కాట కోటి రెడ్డి, సుందర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.



## 13వ వార్డులో కాంగ్రెస్ నాయకులు గడపగడప ప్రచారం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని 13వ వార్డు స్థానిక కౌన్సిలర్ సుల్తాన్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు తూర్పు నూరి రవి గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గెలుపు కోసం పట్టణ కేంద్రంలోని 13 వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రచారం చేస్తూ మళ్లీ ఒకసారి చెయ్యి గుర్తుకి ఓటు వేయాలని గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చామల కిరణ్ రెడ్డి గెలుపు తధ్యమని రెండు లక్షల పై చిలుకు మెజారిటీతో గెలుస్తాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్గాల కుమార్, తూర్పునూరు బాబుగౌడ్, మార్గం నరసింహ, యాదవగయాన్ జంగయ్య పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం

- రైతులు అధైర్య పడొద్దు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు ఎస్. మండలంలో గల పి.ఏ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం చివరి గింజను కొనుగోలు చేస్తామని తడిసిన ధాన్యం వలన రైతులు అధైర్య పడవద్దని అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల వలన ధాన్యం తడవకుండా ముందస్తుగా తార్పాలిన్లు అందుబాటులో ఉంచామని కురుస్తున్న వర్షాలవలన ఎక్కడ కూడా రైతులు తెచ్చిన ధాన్యం తడవకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని, మిల్లర్లు వెంటనే వాహనాల్లో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా 31,335 మంది రైతుల నుండి 1,84,485.000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే రైతులకు ఇప్పటివరకు రూ. 225 కోట్లు చెల్లించామని అన్నారు. అన్ని కేంద్రాల్లో మండల స్థాయి అధికారులు అలాగే ప్రత్యేక అధికారులు పరిశీలన చేయాలని ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. కేంద్రాల్లో పాత గోనె సంచుల బదులు కొత్త గొనె సంచులు వాడాలని అలాగే పాత సంచులు ఉంటే తిరిగి పంపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, పి.ఏ.సి.ఎస్. సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ టాపర్స్ కి జిహెచ్ఎం డీ భార్గవి సన్మానం

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీలోని తంగేడుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 202324 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి పరీక్షలు రాసిన మండల టాపర్స్ గా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అయినాల భాను 9.7 జిపిఏ, సిల్వేరు అనూష 9.5 జిపిఏ సాధించి మండల స్థాయిలో 2వ స్థానం సాధించినందుకు వీరిద్దరిని పాఠశాల జి హెచ్ ఎం శ్రీమతి డి భార్గవి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఊదరి పద్మ పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను పాఠశాల చైర్పర్సన్ మరియు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ బొడ్డు ముత్యం, ఉపాధ్యాయులు శ్రీరాములు నర్సింగరావు వెంకటయ్య వెంకటేశ్వరరావు సత్తయ్య నరసింహ రమాదేవి మంగమ్మ యాదయ్య విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ, విశాలభారతి:** మున్సిపల్ కేంద్రంలోని 13 వ వార్డులో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షంలో 13వ వార్డుకు చెందిన ఉస్మాన్ ఇల్లు పిడుగుపాటుకు గురై ఉస్మాన్ ఇంట్లో ఫ్రిడ్జ్, కూలర్ ఇతర ఇతర సామాగ్రి ధ్వంసం కావడం జరిగింది. సుమారు ఉస్మాన్ ఇంట్లోని సామాగ్రి మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందని గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అచ్యుతరావు, వెంకన్న, మహేందర్ రెడ్డి మరిపెడ మండల బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**ముషీరాబాద్,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగుతుంది. సోమవారం ముషీరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిషేక్ కెనడి, గుర్రం శంకర్ నేతృతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల నుండి స్పందన బాగుందని



ఈ ఎన్నికల్లో దానం నాగేందర్ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

- మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం చివ్వేంల మండల పరిధిలోని మున్యా నాయక్ తండ, రాజు తండా, పాండ్య నాయక్ తండా, మోదింపురం, తిమ్మాపురం, చందుపట్ల గ్రామాల్లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని అన్నారు. అధికారంలోకి వస్తే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు ఇస్తామన్న ప్రధాని మోదీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగ యువతకు కోసం భర్తీ చేస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. కార్పొరేట్ బిజెపి ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చింది ఇచ్చింది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీయే నని గుర్తు చేశారు. తెలంగాణ వస్తే మొదటి ముఖ్యమంత్రి దళితుని చేస్తానన్న కేసీఆర్ అయనే గద్దెనెక్కి కూర్చున్నాడని విమర్శించారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడు ఎకరాలు వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తండాలు, మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం, కరెంటు, తాగు, సాగునీరు ఇచ్చిందని తెలిపారు. సూర్యాపేట ప్రాంతానికి కృష్ణా జలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామని తెలిపారు. ఆగస్టు 15 లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే అర్హులైన వారందరికీ రూ. 4 వేల పెన్షన్, మహిళలకు 2,500, వికలాంగులకు 6,000 అమలు చేస్తామని చెప్పారు. రెండు నెలలకు ఒకసారి ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామ సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. పదేళ్లు మంత్రిగా ఉన్న సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాలు తండాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మారుమూల పల్లెల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధారవత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసుదేవరావు, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మారావు గౌడ్ గెలుపు ఖాయం

- ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా ఇన్చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్..

**ముషీరాబాద్, విశాలభారతి:** పార్లమెంటు ఎన్నికల్లో లస్కర్ నుండి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గెలుపు ఖాయమని ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా ఇన్చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి వల్లనే నగరంలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రజలకు మద్దతుగా పార్లమెంటులో పోరాడేందుకు పద్మారావు గౌడ్ అవసరం ఎంతో ఉందని అందుకోసం ఆయనకు ఓటు వేసి గెలిపించాలని సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



## తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

- సీఐ శ్రీను నాయక్

**నూతనకల్, విశాలభారతి:** తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ నేతృత్వంలో సోమవారం సాయంత్రం ఆకస్మికంగా నూతనకల్ మండల కేంద్రంలో కార్డెన్ నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించొద్దని హెచ్చరించారు. గ్రామాల్లోని సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. యువత వాహనాలను పరిమిత వేగంలో వెళ్లి, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన పత్రాలు లేని 22 బైకులు, 3 ఆటోలు, 2 టాటా ఏసీలు సీజు చేశారు. ఈ కార్డెన్ సెర్చ్ లో తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల ఎస్సైలు ఏడుకొండలు, సైదులు, మధు నాయుడు, నూతనకల్ ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ మండలాల కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పవిత్రమైన వేడుకల్లో అక్షయ తృతీయ ఒకటి



**విజయవాడ / విశాఖపట్నం,విశాలభారతి:** హిందూ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన వేడుకల్లో ఒకటిగా అక్షయ తృతీయను జరుపుకుంటారని పి జి ఐ ఇండియా ఎండి వైశాలి బెనర్జీ పేర్కొన్నారు. కొత్త ప్రారంభాలు, సంపద అదృష్టాన్ని అక్షయ తృతీయ సూచిస్తుందని తెలిపారు. ప్లాటినం అరుదైన వస్తువు కావటం చేత యువతను ఆకట్టుకుంటుందని చెప్పారు. ప్లాటినం ఆభరణాలు అక్షయ తృతీయ యొక్క సారాంశంతో ప్రతిధ్వనిస్తాయని తెలిపారు. కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ కళ్యాణ్ రామన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను తీర్చడానికి విభిన్నమైన ఆభరణాల డిజైన్లను కస్టమర్లకు అందించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అక్షయ తృతీయ వంటి శుభ సందర్భంలో ప్లాటినం ఆభరణాలు ప్రధాన ఎంపికగా నిలుస్తాయన్నారు. జోయాలుక్కాస్ చైర్మన్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ సంపద అదృష్టం శ్రేయస్సుకు ప్రతీకగా విలువైన ఆభరణాలను కొనుగోలు చేయడానికి అక్షయ తృతీయ నిలుస్తుందని తెలిపారు. సెన్ కో గోల్డ్ అండ్ డైమండ్స్ సీఈఓ ఎం డి సువంకర్ సేన్ మాట్లాడుతూ ప్లాటినం లోహం యొక్క స్వచ్ఛత సహజసిద్ధమైన కారణంగా యువతరం ప్లాటినం ను ఎక్కువగా ఎంపిక చేసుకుంటున్నారని తెలిపారు. అక్షయ తృతీయ నాడు పురస్కరించుకొని వినియోగదారులకు విలువైన అనేక రకాల డిజైన్లు ఆభరణాలను అందుబాటులో ఉంచామన్నారు. కళామందిర్ డైరెక్టర్ మిలాన్ షా మాట్లాడుతూ అక్షయ తృతీయ ను పురస్కరించుకొని ప్లాటినం ఆభరణాల అమ్మకాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇష్టపడే విలువైన ఆభరణాలుగా ప్లాటినం ఎంచుకోవడానికి వినియోగదారులు ఆసక్తి చూస్తారని తెలిపారు. ప్లాటినం ఆభరణాలను దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైలర్ వద్ద కొనుగోలు చేయాలని సూచించారు.





## కాంగ్రెస్ నేత 'కాట' ఇంటికి దీపాదాస్ మున్షీ

**పటాన్ చెరు,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఇంటికి వచ్చారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డితో కలిసి రామచంద్రపురం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షికి కాట శ్రీనివాస్ గౌడ్ శాలువాను కప్పి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో దీపాదాస్ మున్షి సమావేశమయ్యారు. ఎంపీ ఎన్నికల ప్రచారం ఎలా సాగుతుందో తెలుసుకున్నారు. ప్రచారంలో మరింత వేగం పెంచాలని ఆమె సూచించారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు విజయం కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. పెద్ద గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగారాలని, వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించి పఠాన్ చెరువు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ మైనారిటీ విభాగం జిల్లా కన్వీనర్ హబీబ్ జానీ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వి.చంద్రారెడ్డి, కోలుకూరి నరసింహారెడ్డి, శశిధర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## గీతం సంస్కృతిని సుసంపన్నం చేయండి

- ఏస్ అవార్డుల ప్రదానోత్సవంలో క్యాంపస్ లైఫ్ డీన్ బాల్ కుమార్ పిలుపు

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతం హైదరాబాద్ ప్రాంగణ సంస్కృతిని సుసంపన్నం చేయడంలో విద్యార్థులు, విద్యార్థి బృంద సభ్యుల విశిష్ట సహకారాన్ని గీతం క్యాంపస్ బెస్ట్ డీన్ డాక్టర్ బాల్ కుమార్ గురునాథ్ మూర్తి బహుదా ప్రశంసించారు. ఆ దిశగా మిగిలిన విద్యార్థులు కూడా సాగాలని పిలుపునిచ్చారు. పాఠ్యేతర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, విశేష సేవలు అందించిన విద్యార్థులు, విద్యార్థి బృందాలను గీతమ్ లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లెఫ్ట్ సోమవారం 'ఏస్. అవార్డులు 2024'లతో సత్కరించింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల్ కుమార్ స్టూడెంట్ లెఫ్ట్ డైరెక్టర్ డాక్టర్ రీమా చౌదరితో కలిసి ఏస్ ఆకార్డులను ప్రదానం చేశారు. వివిధ అవార్డు కేటగిరీలలో దాదాపు 800 పెగా దరఖాస్తులు తమకు అందాయని, అందులో అత్యుత్తమమైన వాటిని ఎంపికచేసి సత్కరిస్తున్నట్లు వారు తెలియజేశారు. పాఠ్యేతర కార్యకలాపాల పరివర్తన ప్రభావాన్ని ఈ సందర్భంగా వారు నొక్కి చెప్పారు. ఈ అవార్డు కోసం నామినేట్ అయిన వారిని, అవార్డు గ్రహీతలను వారు అభినందించారు. ఈ వేడుకలో కళాకృతికి అత్యంత చురుకైన విద్యార్థి క్లబ్, బెస్ట్ మార్కెటింగ్ అండ్ సోషల్ మీడియా క్యాంపెయిన్, ఈ యేటి అత్యుత్తము స్టూడెంట్ లైఫ్ క్లబ్ అవార్డులను ఇచ్చి సత్కరించారు. అలాగే కోగన్ కి బెస్ట్ ఎగ్జిక్యూటివ్ బోర్డు, పయనీర్స్ క్లబ్ కు డాక్యుమెంటేషన్లో ఎక్సలెన్స్ అవార్డు, ప్రీతిక శివకుమార్ కు ఆల్ రౌండర్ ఆఫ్ ది ఇయర్, ఆదిత్య వర్ధన రావ్ కు అత్యుత్తము అచీవర్ ఆఫ్ ది ఇయర్, గీతం మోడల్ యునైటెడ్ నేషన్స్ (జీఎంయూఎన్) కు అత్యంత ఇష్టమైన స్టూడెంట్ లెఫ్ట్ అవార్డు, ఇలా పలు కేటగిరీలలో అవార్డులు ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులందరినీ అలరించాయి. గీతం ప్రాంగణంలో నిర్వహించిన వివిధ కార్యకలాపాల సమాహారంగా ఓ వీడియోను ప్రదర్శించారు. తొలుత, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ అసిస్టెంట్ డైరెక్టర్ జియో సిరిల్ పొడిపర వార్షిక నివేదికను సమర్పించగా, చివరగా సీనియర్ మేనేజర్ సియాలి బసు వందన సమర్పణ చేశారు. రాహుల్ మండల్, వికాస్ సమన్వయంతో సాగిన ఏస్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అంతా చప్పట్లతో మార్మోగి, అవార్డ్ గ్రహీతలను ప్రశంసించి, మరింత ప్రోత్సహించేలా సాగింది. ఏస్ అవార్డులు గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని విద్యార్థుల అసాధారణ ప్రతిభ, అంకితభావాన్ని ఎత్తి చూసేలా, చక్కటి వ్యక్తులను రూపొందించడంలో పాఠ్యే తర కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పేలా సాగింది.



## బోడుప్పల్ లో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ప్రచారం

- కార్యక్రమం లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి,విశాలభారతి:** మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో 17వ డివిజన్ లో భారీ ఎత్తున ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ శ్రీమతి పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా గహ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- శ్రీగణేష్
- కేంద్ర మాజీ మంత్రి సర్వే తో బేటీ

**విశాలభారతి,కంటోన్మెంట్:** కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా బేటి అయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోవాల్సిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలను క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరుతెన్నుల పై అరా తీశారు. ప్రధానంగా కంటోన్మెంట్ లో ఎన్నికల ప్రచారం, ప్రతి ఓటరును కలుసుకునే విధంగా ముందుకు వెళ్తున్న కార్యాచరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రాష్ట్ర సర్కారు కంటోన్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధికి బాటలు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు శ్రీ గణేష్ స్పష్టం చేశారు.



# కీసర గుట్టలో కాంగ్రెస ఇంటింటి ప్రచారం

■ రామిడి స్వప్న విజయ్ రెడ్డి.

**విశాల భారతి,కీసర :** కీసర గుట్టలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసిన కీసర మాజీ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి.ఈ సంధర్భంగా కీసర మాజీ వార్డు సభ్యురాలు రామిడీ స్వప్న విజయ్ రెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కీసర గుట్టలో ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంలతో అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అరు గ్యారెంటీల పథకాలు చూసి ప్రజలు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారని గుర్తుచేశారు.గతంలో మల్కాజిగిరిలో పార్లమెంట్ బరిలో గట్టి పోటీ ఉన్న రేవంత్ రెడ్డిని ఎంపిగా గెలిపించిన ఘనత మల్కాజిగిరి ప్రజలదని అన్నారు.అదే విధంగా ఈసారి కూడా మల్కాజిగిరి పార్లమెంటు ఎంపిగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కాయం అని అన్నారు.దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంత పెద్ద పార్లమెంట్ కి ఓ మహిళ నాయకురాలికి ఎంపి సీట్ ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు.కావున మహిళా ఓటర్లు తప్పకుండా పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి బరి మెజారిటీతో గెలిపించాలని అని కోరారు.ప్రతి రోజూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడీ విజయ్ కుమార్ రెడ్డి,కీసర మాజీ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్త,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మొరుగు ముత్యాలు,మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాజా మొయినుద్దీన్,ఎస్సి సెల్ అధ్యక్షుడు చినింగని నరసింహ,కాంగ్రెస్ నాయకులు మొరుగు దశరథ్,అన్వర్,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# హుషారులో 'హస్తం'..జోరుగా సాగిన 'నీలం' ప్రచారం

- మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారం
- ఎంపీ అభ్యర్థి నీలం మధు రోడ్ షో
- హవేలీ ఘనాపూర్ నుంచి బూరుగుపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ
- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అంబేద్కర్ మైనంపల్లి రోహిత్
- మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు

**పటాన్ చెరు,విశాలభారతి:** మెదక్ నియోజకవర్గంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. హవేలి ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లిలో జరిగింది. హవేలి ఘనపూర్ నుంచి బూరుగుపల్లి వరకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ఆధ్వర్యంలో భారీ వాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మైనంపల్లి రోహిత్ ద్విచక్ర వాహనంపై ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కూర్చోని ప్రచారం చేశారు. బైక్ ర్యాలీ ద్వారా బూరుగుపల్లికి చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధు, ఎమ్మెల్యే రోహిత్ లకు గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికి మంగళహారతులు పట్టారు. కాంగ్రెస్ నేతలు, నాయకులు ఎంపీ అభ్యర్థి నీలం మధు, ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**అభివృద్ధికి బాటలు వేస్తా..**

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి తనకు పోటీ చేసే భాగ్యం కలిగిందని, తనను గెలిపించాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. బూరుగుపల్లి కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. బూరుగుపల్లి గ్రామంలో ఒక్క పేదవాడికైనా బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిందా ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ హాయంలో భూములు, పేదలకు ఇండ్లు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఎలక్షన్ కోడ్ అయిపోయిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అమలవుతున్న ఆరు గ్యారెంటీలతో పేదలకు మేలు జరిగిందన్నారు. రాష్ట్రం నుంచి కేంద్రం నుంచి వచ్చే నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**- ఎంపీ అభ్యర్థి నీలం మధు**

**ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖతం..**

ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పని అయిపోయిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెడతాం, రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామన్నారు. సిద్దిపేటలో, గజ్వేల్, సిరిసిల్లలో బిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అయిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యువనేత ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి సురేష్, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, వెంకట్, రాములు, డాక్టర్ రాములు, సిద్ధ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**- ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్**



# కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

■ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, విశాలభారతి :** బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో తారానగర్, లింగంపల్లి విలేజ్, బృందావనం కాలనీ,రామయ్య నగర్ కాలనీల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అలాగే మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్, వార్డు మెంబర్లు,బస్తీ కమిటీ అధ్యక్షులు,యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బూత్ కమిటీ ఇన్చార్జిలు,బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలను కాలరాసిన మోడీ సర్కార్ ను ఓడించండి

■ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె.చందు యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కార్మిక చట్టాలను కాలరాసిన మోడీ సర్కార్ ను ఓడించాలని ఏఐటీయూసిజిల్లా కార్యదర్శి కె చందు యాదవ్ పిలుపునిచ్చారు.సోమవారం ఏఐటీయూసీ సంస్థగత నిర్మాణ సమావేశం శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యాలయంలో కే వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రామకృష్ణ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ..40 కార్మిక చట్టాలను,నాలుగు కోడుల కిందికి మార్చిన మోడీ సర్కార్ ను నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి పంపవలసిన అవసరం ఆసన్నమైందన్నారు.ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్,రైల్వే, విమానయన,స్టీల్ ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ఫ్యాక్టరీలతో పాటు వ్యవసాయ చట్టాలను కాల రాసిన మోడీ నైతిక బాధ్యత వహించి ఎలక్షన్ నుంచి తప్పుకోవాలి అన్నారు.ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏఐటియుసి నూతన అధ్యక్షునిగా కే చందు యాదవ్, తుపాకుల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాములన్న మాట్లాడుతూ. గతంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలో ఎన్నో ఆటో స్టాండ్లు నెలకొల్పిన ఘనత ఏఐటియుసి కి ఉందన్నారు.కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తానని ఏఐటీయూసీని పూర్వవైభవం తెస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు.టి.కృష్ణ,టి.మహేష్ ఎస్. కొండలయ్య,డి.నిరంజన్ పర్వతాలు,తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హస్తంలో కోవర్టులు

**విశాలభారతి,కంటోన్మెంట్ :** కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని మాజీ మంత్రి మల్లా రెడ్డి సంచలనాలకు తెరలేపారు. మల్కాజిరిగి పార్లమెంట్ నియోజికవర్గం పరిధిలో భారత రాష్ట్ర సమతిని వీడి హస్తంపార్టీలో చేరిన వారందరిని తానే స్వయంగా ఆ పార్టీలోకి పంపినట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ కంటోన్మెంట్ నియోజికవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశానికి ఆయను ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బందగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పోరేటర్లు, కౌన్సలర్లు కోవర్టులే అని అభివర్ణించారు. వారందరు ఎన్నికల తర్వాత తిరిగి బీఆర్ఎస్ లోకి వస్తారని జోస్యం చెప్పారు. ఇక మల్కాజిగిరి ఎంపీ స్థానంను ఇటు ఉప ఎన్నికల్లో రెండు స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నివేదిత తనకు కూతరు వంటిదని ఎమ్మెల్యేగా గెలుస్తుందన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి తన తమ్ముడు వంటివాడని ఎంపీగా గెలుస్తారని చిలుక పలుకులు ఫలికారు.50 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ , 10 ఏళ్ల బీజేపీ పాలనలో దేశానికి ప్రజలకు చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. ఇరు పార్టీల వారు ప్రజలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. మరోవైపు కాంగ్రెస్ కు ప్రజలును ఓట్లు అఢిగే నైతికి అర్హత లేదని స్పష్టం చేశారు.ప్రజలకు తాగేందుకు నీల్లు, సాగు నీరు ఇచ్చారాని ప్రశ్నించారు.మరోవైపు ఎన్నికల హామీలను నెరవేర్చడలేక ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.ఎంపీ ఎన్నికల్లో ఎన్ని స్థానాలు గెలుస్తారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇక మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర తో కాంగ్రెస్, బీజేపీ నేతలవెన్నులో వనుకు పట్టిందని ఎద్దేవ చేశారు.బీజేపీ,కాంగ్రెస్ కు క్యాడర్ లేదని మల్లా రెడ్డి ఆరోపించారు.తిట్ల పురానాలు మాని ప్రజలకు సేవ చేయడం పై దృష్టి పెట్టాలనిచురకలెట్టారు.కేసీఆర్ అప్పులు చేసినా ప్రజలు సేవలు చేయడం లో వైఫల్యం చెందలేదని స్పష్టం చేసిన ఆయన రేవంత్ రెడ్డి అప్పులు చేసైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. శ్రీగణేష్ గెలిస్తే బీజేపీలోకి వెల్లడం ఖాయం. మల్లా రెడ్డి కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో శ్రీగణేష్ గెలిస్తే భారతీయ జనతా పార్టీలోకి వెల్లడం ఖాయమని మల్లా రెడ్డి జోస్యం చెప్పారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లు పార్టీలు మారడం ఆయకు శరామామూలేని ఆరోపించారు.బీఆర్ఎస్ లో ఉన్నా ఏనాడు తాను తనను కలువులేదని, ఆ అవకాశం నేను ఇవ్వలేదని పేర్కొన్నారు. దివంగత నేత సాయన్న కడుపు కాల్చుకుని ప్రజలు సేవ చేశారని గుర్తు చేశారు.మరోవైపు కంటోన్మెంట్ నియోజికవర్గానికి బీజేపీ చేసింది ఏం లేదని తెలిపిన ఆయన స్థానికి ప్రజలు పాకిస్తాన్ లో ఉన్నారా అని ప్రశ్నించారు.50 ఏల్లు గడిచినా స్థానిక పేదల జీవితాల్లో మార్పులేదని స్పష్టం చేశారు.ఎంపీ,ఉపఎన్నికల్లో గెలుపు పై ఓపెన్ చాల్లేంజ్ చేశారు. అందుకు కాంగ్రెస్ ,బీజేపీ సిద్దమాని ,సవాలు విసిరారు.మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంను, కంటోన్మెంట్ నియోజికవర్గాన్ని బీఆర్ఎస్ గెలిచితీరుతుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకుని కేసీఆర్ కు బహుకరిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఓట్లు అఢిగేందుకు కారణాలను వివరించారు. కరెంట్ కోతలు లేవు, తాగు నీటి సమస్య లేదు, సాగుకు నీరిచ్చాము,గ్రేటర్ లో ట్రాఫిక్ సమస్యను తీర్చేందు 36 పై ఓవర్లు నిర్మించాము.పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించాము అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు, కంటోన్మెంట్ ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత,ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్,మహేశ్వర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి బైక్ ర్యాలీ ని జయప్రదం చేయండి

- గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
- హాజరు కానున్న తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు కె. అన్నామలై



**విశాలభారతి,శేరిలింగంపల్లి:** చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రవికుమార్ యాదవ్ కోరారు.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ డివిజన్ లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు రాయదుర్గం లో నిర్వహించనున్న బైక్ ర్యాలీకి తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కె. అన్నామలై ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభిస్తారు అన్నారు. ర్యాలీలో బిజెపి శ్రేణులు అభిమానులు, యువత భారీ సంఖ్యలో తరలి రావాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ప్రకటనలో కోరారు. రాయదుర్గం నుండి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ మధురానగర్, ఖాజాగూడ, నానక్ రాంగూడ, విప్రో సర్కిల్, ఐఐటి జంక్షన్ గచ్చిబౌలి సంధ్య కన్వెక్షన్ వరకు సాగనుందన్నారు.డివిజన్ వ్యాప్తంగా ఉన్న బిజెపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు,ర్యాలీలో పాల్గొని కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.



# సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలి

- శ్రీశైలం గౌడ్
- కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్
- భారీగా తరలివస్తున్న జనం

**విశాలభారతి, కుత్బుల్లాపూర్ :** చంద్రగిరి నగర్, జగద్గిరిగుట్ట బస్టాప్, భగత్ సింగ్ నగర్, పద్మ నగర్ రింగ్ రోడ్, సుభాష్ నగర్ లాస్ట్ బస్టాప్, సంజయ్ గాంధీ నగర్ లలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డితో కలిసి సునీతా మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఓటర్లను అభ్యర్ధించారు.



# రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి

- ఎల్బీనగర్లో కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశం.
- మార్గ నిర్దేశం చేసిన ఎన్నికల ఇంచార్జ్ , లోక్సభ సభ్యురాలు జ్యోతి మణి,
- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్.

**ఎల్బీనగర్ విశాలభారతి:** రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి అంటే కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలని, దక్షిణాది రాష్ట్రాల నుంచి మిత్రపక్షాలతో కాకుండా సొంతంగానే 60 స్థానాలు గెలుపొందాల్సిన అవసరం ఉందని మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి, లోక్ సభ సభ్యురాలు జ్యోతి మణి సెన్నిమలై పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నేతలు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అడ్వైజరి కమిటీ ప్రతినిధులతో జ్యోతి మణి , టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ తో కలిసి సమీక్షా సమావేశాన్ని సోమవారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు న్యాయ గ్యారెంటీలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి అందించి, తిరిగి రిసిప్టును తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ కు ఐదుగురు మహిళలు, ఐదుగురు యువకులతో కమిటీ వేయాలన్నారు. మధుయస్కి గౌడ్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలవటం ఎంతో ప్రాధాన్యత తో కూడుకున్నదన్నారు. అందులో ఎల్బీనగర్ నుంచి భారీ మెజార్టీ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జ్యోతిమణి, మధుయాష్కి గౌడ్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# భువనగిరిలో హస్తం హవా ఖాయం

- ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్
- ఇంజాపూర్ లో డింపుల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** భువనగిరి గడ్డ... కాంగ్రెస్ అడ్డా అని... కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే పేదలకు అండగా నిలబడతాడని ఆయన సతీమణి డింపుల్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితా ధన్ రాజ్ గౌడ్ తో కలిసి ఇంజాపూర్ 13, 14, 24వ వార్డుల్లో గడప గడపకి తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ కు జనం పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ది పేదల ప్రభుత్వమని, పేదల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధిక సీట్లు గెలిపించి రాహుల్ కి గిఫ్ట్ ఇస్తామని అన్నారు. భువనగిరిలో కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు పక్కా అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తుల శంకర్ గౌడ్, మల్లెల రవిశంకర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, కొర్ర నరేందర్, నరేష్ నాయక్, వినోద్, భాస్కర్, శంకర్ నాయక్, కంద్య నాయక్, సర్దార్ నాయక్, మురళి నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ గూటికి చేరిన ప్రేమ్ నగర్ నేత ఇమామ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఇమామ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా తిరిగి స్వంత గూటికి చేరారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీలోకి రాగ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు బూటకపు,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారన్నారు.పక్క పార్టీల వారిని చేర్చుకుంటు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మభ్య పెట్టి ప్రలోబాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితోలో కాంగ్రెస్ పార్టీ దిగజారిందన్నారు. నిఖార్సయిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు పార్టీని వదిలి వెళ్లరని,బీఆర్ఎస్ పార్టీ సముద్రంలాంటిదని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని,రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఎంపీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబ శివరావు, జంగయ్య యాదవ్, బ్రిక్ శ్రీనివాస్,కరీం, పితాని శ్రీనివాస్,సాంబయ్య మామిడల రాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
8
మంగళవారం,
07.05.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# సలార్2 ... రిస్కే మరి

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన సలార్ మూవీకి థియేటర్స్ లో యావరేజ్ టాక్ వచ్చింది. భారీ బడ్జెట్ తో హోంబలే ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. మంచి అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకి వచ్చిన సలార్ ఆ క్రేజ్ ను ఎక్కువ రోజులు కొనసాగించలేకపోయింది. బాహుబలి2 తర్వాత ప్రభాస్ నుంచి వచ్చిన చిత్రాలలో ఇది బెస్ట్ అనే అభిప్రాయం వ్యక్తం అయినప్పటికి పూర్తి స్థాయిలో మాత్రం క్లిక్కవ్వలేదు అనే టాక్ వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ 700+ కోట్లకి పైగా కలెక్షన్స్ రాబట్టింది. చిత్ర యూనిట్ వెయ్యి కోట్ల కలెక్షన్స్ వస్తాయని అంచనా వేసింది. ఆ టార్గెట్ ని సలార్ రీచ్ కాలేకపోయింది. ఈ చిత్రానికి పోటీగా షారుఖ్ ఖాన్ డంకీ మూవీ రిలీజ్ అయ్యింది. ఆ సినిమా ఇంపాక్ట్ సలార్ కలెక్షన్స్ పై పడింది. అదే సమయంలో సినిమా కూడా పూర్తిస్థాయిలో ప్రేక్షకులని మెప్పించలేదు. కేజీఎఫ్ సిరీస్ తో ప్రశాంత్ నీలా ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఈ కారణంగా సలార్2 పైన భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ప్రశాంత్ నీల్ మొదటి చిత్రం ఉగ్రం సినిమానే సలార్ గా రీమేక్ చేశారనే టాక్ ప్రచారం అయ్యింది. బడ్జెట్ ఎక్కువ ఖర్చు పెట్టి ఖాన్సార్ అనే ఒక ఫిక్షనల్ మాఫియా సిటీ క్రియేట్ చేసి ఆ బ్యాక్ డ్రాప్ లో సలార్ ని గ్రాండ్ స్కేల్ పై చూపించారని కామెంట్స్ వినిపించాయి. ఇది కూడా సినిమాపై నెగిటివిటీ పెరగడానికి కారణం అయ్యింది. కన్నడంలో అయితే సలార్ మూవీ బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. అయితే ఇప్పుడు సలార్ కి సీక్వెల్ గా శౌర్యంగ పర్వం తెరకెక్కించే పనిలో ప్రశాంత్ నీల్ ఉన్నారు. సలార్ కంటే ఎక్కువ బడ్జెట్ ఈ సీక్వెల్ కి పెట్టాల్సి ఉంటుందంట. సలార్ ఏవరేజ్ కావడంతో సలార్ 2పై ప్రేక్షకులకి పెద్ద ఆసక్తి కనిపించడం లేదు. అందుకే భారీ బడ్జెట్ ఖర్చు పెట్టి సలార్ 2 చేయడం రిస్క్ అవుతుదనే ఆలోచనలో నిర్మాత విజయ్ కిరంగదూర్ ఉన్నారంట. అయితే సలార్ క్లైమాక్స్ లో ప్రశాంత్ నీల్ చాలా ప్రశ్నలకి సమాధానాలు చెప్పకుండా విడిచి పెట్టాడు. ఈ నేపథ్యంలో పార్ట్ 2 కచ్చితంగా హై లెవెల్లో డిజైన్ చేయాలని అనుకుంటున్నారు. మరి బడ్జెట్ విషయంలోనే దర్శక, నిర్మాతల మధ్య చర్చల కారణంగా మూవీ షూటింగ్ ఆలస్యం అవుతుందని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోన్న మాట. మరి ప్రశాంత్ నీల్ పార్ట్2తో ఇటు నిర్మాతను అటు అభిమానులను సాటిస్ఫై చేయగలడా వేచి చూడాలి మరి.

# లక్కీ హీరోయిన్ కి కష్టాలు మొదలయ్యాయా..?

టాలీవుడ్ లో ఎంట్రీ ఇవ్వడమే సూపర్ హిట్ పడితే ఆ హీరోయిన్ కి విపరీతమైన క్రేజ్ ఏర్పడుతుంది. ఫస్ట్ సినిమాతోనే బ్లాక్ బస్టర్ కొడితే ఆమెది లక్కీ హ్యాండ్ అని ముద్ర వేస్తారు. పరిశ్రమలో హిట్ పడితే వచ్చే ఎంకరేజ్మెంట్ తెలిసిందే. ఆ వెంటనే వరుస ఛాన్సులు వచ్చేస్తాయి. అయితే ఆ టైం లోనే తమ క్లవర్ నెస్ ని ప్రదర్శించాల్సి ఉంటుంది. ఆఫర్లు వచ్చాయి కదా అని అన్నీ చేసుకుంటూ పోతే మాత్రం కెరీర్ రిస్క్ లో పడుతుంది. అలా అని మరీ ఆచి తూచి అడుగులేస్తూ పోతే కెరీర్ నెమ్మదిస్తుంది. తెలివిగా సరైన కథా ఎంపికలతో సక్సెస్ లు కొట్టాల్సి ఉంటుంది. ఇదే క్రమంలో బాలీవుడ్ నుంచి వచ్చి తెలుగులో నటించిన ఫస్ట్ సినిమా సూపర్ హిట్ అందుకున్న ఒక బ్యూటీ ఆ తర్వాత వచ్చిన సెకండ్ సినిమాతో కూడా సక్సెస్ అందుకుంది. రెండు హిట్లు పడ్డాక ఇక ఆమెకు తిరిగుంటుందా అనుకుంటే సడెన్ గా ఆమె కెరీర్ కు స్పీడ్ బ్రేక్ పడేలా థర్డ్ సినిమా ఫ్లాప్ అయ్యింది. సీతారామం తో తెలుగు తెరకు పరిచయమైన మృణాల్ ఠాకూర్ బాలీవుడ్ లో తనకున్న ఇమేజ్ ను మించి క్రేజ్ తెచ్చుకుంది. అక్కడ తనని కేవలం రొమాంటిక్ హీరోయిన్ గానే చూస్తున్నారు తప్ప లవ్ స్టోరీస్ ఛాన్సులు ఇవ్వట్లేదని ఫీల్ అవుతున్న మృణాల్ తెలుగులో సీతారామం తో సూపర్ అనిపించుకుంది. ఆ తర్వాత నానితో చేసిన హాయ్ నాన్నతో కూడా మెప్పించింది. అయితే అదే ఊపుతో విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరచింది. సినిమా కథ కథనాలతో డైరెక్టర్ పరశురాం పూర్తిగా ఫెయిల్ అవ్వగా హీరోగా విజయ్ హీరోయిన్ గా చేసిన మృణాల్ నటన పర్వాలేదు అనిపించినా సినిమాను కాపాడలేకపోయింది. రెండు హిట్లు కాదు ఒక్క ఫ్లాప్ పడేసరికి మృణాల్ గ్రాఫ్ కిందకు పడిపోయింది. తెలుగులో అమ్మడు ఇప్పటివరకు తన నెక్స్ట్ సినిమా సైన్ చేయలేదు. రెండు హిట్లు పడ్డప్పుడు ఆహా ఓహో అన్న వారంతా ఇప్పుడు ఆమెను ఫ్లాప్ హీరోయిన్ అనేస్తున్నారు. నెక్స్ట్ సినిమా ఆఫర్ కోసం అమ్మడు వెయిట్ చేస్తుండగా తెలుగులో మృణాల్ ఠాకూర్ కు కష్టాలు మొదలయ్యాయని అంటున్నారు. మేకర్స్ ఆమెను కాదంటున్నారో లేదా హిట్ కథ కోసం అమ్మడు వెయిట్ చేస్తుందో కానీ మృణాల్ ఫోర్త్ సినిమా అనౌన్స్ మెంట్ వచ్చేదాకా ఆమె గురించి ఇలాంటి వార్తలు వస్తూనే ఉంటాయి.



# విజయ్ దేవర కొండకు గ్రాండ్ వెల్‌కమ్..



ఇటీవలే పరశురాం డైరెక్షన్‌లో ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ (Vijay Deverakonda). భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. ఇక అభిమానుల ఫోకస్ అంతా విజయ్ దేవరకొండ నటిస్తోన్న అప్‌కమింగ్ ప్రాజెక్ట్ (VD12) పైనే ఉంది. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో స్పై థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీ షూటింగ్‌ను ఇటీవలే హైదరాబాద్‌లో షురూ చేశారని తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండపై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్.తాజాగా VD12 కొత్త న్యూస్ కోసం ఎదురుచూస్తున్న వారి కోసం నయా అప్‌డేట్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ షూటింగ్ కోసం విజయ్ దేవరకొండ వైజాగ్‌లో ల్యాండయ్యాడు. విశాఖ పట్నం ఎయిర్‌పోర్టులో విజయ్ దేవరకొండకు ఘన స్వాగతం పలికిన అభిమానులు.. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అభిమానుల హర్షధ్వానాల మధ్య ఈ సినిమా షూటింగ్ రీస్టార్ట్ అయింది. అభిమానులు, ప్లకార్డులు, కటౌట్‌లు పట్టుకొని విజయ్ దేవరకొండ మరింత ఎనర్జీ నింపారనడంలో ఎలాంటి సందేహం లేదు. వరుస ఫ్లాపులు మూటగట్టుకుంటున్న విజయ్ దేవరకొండకు ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ పడాలని అందరూ విష్ చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# ధనుష్ 'రాయన్' ఫస్ట్ సింగిల్ వచ్చేస్తోంది



కోలీవుడ్ నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం రాయన్. తెలుగు నటుడు సందీప్ కిషన్, మలయాళం నటుడు కాళిదాస్ జయరాం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మటన్ కొట్టు రాయన్‌గా ధనుష్ లుక్‌తో పాటు సందీప్ కిషన్, కాళిదాస్ జయరాం పోస్టర్‌లు వైరల్ అయ్యాయి. ఇక ఈ సినిమాను జూన్ 07న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే విడుదలకు ఇంకా నెల రోజులు ఉండడంతో ఇప్పటినుంచే ప్రమోషన్స్ షూరు చేసింది రాయన్ టీమ్. ఈ సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ అనౌన్‌స్‌మెంట్ ఇచ్చింది. రాయన్ నుంచి ఫస్ట్ సింగిల్‌ను మే 09 విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఎ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాతో పాటు ధనుష్ ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా అనే సినిమా చేస్తున్నాడు.

# ఆరు నెలలకు అఫిషియల్ అనౌన్స్‌మెంట్



తమిళ స్టార్ హీరో విక్రమ్ తనయుడు ధ్రువ్ ఇప్పటికే అర్జున్ రెడ్డి రీమేక్ అయిన ఆదిత్య వర్మ మరియు తండ్రి తో కలిసి మహాన్ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. మొదటి సినిమా రీమేక్ అయినా కూడా నటుడిగా తనను తాను నిరూపించుకునేందుకు చక్కగా ఉపయోగపడింది. మహాన్ లో తండ్రికి పోటీ అన్నట్లుగా నటించి మెప్పించాడు. తదుపరి సినిమా విషయంలో ధ్రువ్ ఆలస్యం చేస్తూ ఉండటంతో తమిళ మీడియాతో పాటు కొన్ని మీడియా సంస్థల్లో అతడి నుంచి మూడో సినిమా రాదేమో అనే అనుమానాలు వ్యక్తం చేశారు. ధ్రువ్ కి సినిమాలపై ఆసక్తి లేదనే ప్రచారం కూడా కొందరు చేశారు. ఆ వార్తలన్ని పుకార్లే అని, ఆ ప్రచారం అంతా కూడా అబద్దం అని ధ్రువ్ పలు సందర్భాల్లో చెప్పకనే చెప్పాడు. కొన్ని నెలలో క్రితం ధ్రువ్ హీరోగా మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందబోతుంది, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ అనే వార్తలు వచ్చాయి. అధికారింగా మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఎట్టకేలకు ధ్రువ్ కొత్త సినిమాపై క్లారిటీ వచ్చింది. చిత్ర యూనిట్ సభ్యులు మొత్తం సింగిల్ ఫ్రేమ్ లో కూర్చుని సినిమా అనౌన్స్‌మెంట్ కోసం ఫోటోకు ఫోజ్ ఇచ్చారు. ధ్రువ్ మరోసారి నటుడిగా మెప్పించడంతో పాటు హీరోగా నిలదొక్కుకోవడం ఖాయం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. పా రంజిత్ శిష్యుడు అయిన మారి సెల్వరాజ్ ఇప్పటికే పరియేరుం పెరుమాల్ సినిమాతో జాతీయ అవార్డు అందుకోవడంతో పాటు, ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసి హిట్ అందుకున్నాడు. కనుక ఈ సినిమా కూడా కచ్చితంగా ధ్రువ్ కి హిట్ ను ఇవ్వడం ఖాయం. తన శిష్యుడు అయిన మారి సెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను స్వయంగా పా రంజిత్ నిర్మించబోతు న్నాడు. హీరోయిన్ గా అనుపమ పరమేశ్వరన్ నటించడం వల్ల తెలుగు మరియు తమిళ ఇండస్ట్రీలో ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# పొట్టి పరికిణీలో మాజీ మిస్సు హొయలు

వరుణ్ తేజ్ సరసన 'ఆపరేషన్ వేలెంటైన్'లో నటించింది మాజీ మిస్సు మానుషి చిల్లర్. ఆ సినిమా తనకు చిరస్మరణీయమైన విజయాన్ని అందించింది. మానుషి కెరీర్ లో మొదటి విజయంగా కూడా దీనిని చెప్పొచ్చు. 2018లో మిస్ వరల్డ్ అయిన మానుషి ఆ తర్వాత బాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించినా కానీ అక్కడ అదృష్టం కలిసి రాలేదు. ఏ ఒక్కటీ వర్కవుట్ కాలేదు. సమ్రాట్ పృథ్వీరాజ్, ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ పెద్ద ఫ్లాపులయ్యాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న లేటెస్ట్ మూవీ కూడా తన ఆశల్ని అడియాసలే చేసింది. ఇటీవలే విడుదలైన బడే మియాన్ చోటే మియాన్ అతి పెద్ద డిజాస్టరైంది. తదుపరి టెహ్రాన్ అనే చిత్రంలో నటిస్తోంది. ప్రస్తుతానికి ఈ సినిమాపైనే తన హోప్స్ అన్నీ. మరోవైపు మానుషి లైమ్ లైట్ నుంచి దూరం కాకుండా నిరంతరం ఫోటోషూట్లతో అభిమానులకు టచ్ లో ఉంది. ఇన్ స్టా వేదికగా మానుషి షేర్ చేస్తున్న వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా మానుషి షేర్ చేసిన ఓ స్పెషల్ ఫోటోషూట్ వెబ్ లో వైరల్ గా మారింది. ఇందులో పొట్టి పరికిణీలో ఎంతో వైబ్రేంట్ గా కనిపిస్తోంది ఈ బ్యూటీ. తనవైన దేహశిరుల్ని అల్లుకున్న ఫ్లోరల్ బ్లాక్ డిజైనర్ శాటిన్ గౌన్ ఎంతో ఒద్దికగా కుదిరింది. మానుషి హాట్ నెస్ ని ఈ గౌన్ ఎలివేట్ చేస్తోంది. ఈ అమ్మడి ప్రయత్నాలు చూస్తుంటే మరోసారి అవకాశాల వెల్లువ కోసం తపిస్తోందనే అర్థమవుతోంది. జాన్ అబ్రహాం సరసన నటిస్తున్న టెహ్రాన్ తనకు బ్రేక్ ఇస్తుందనే ఆశిస్తోంది. కొన్నిటికి కాలమే సమాధానం ఇవ్వాలి.

# 20 ఏళ్ల తర్వాత 'మన్మధుడి' మహేశ్వరి..!

ఇండస్ట్రీలో ప్రతి ఏడాది ఎంతో మంది హీరోయిన్స్ అడుగు పెడుతూ ఉంటారు. వారిలో అతి కొద్ది శాతం మంది మాత్రమే సక్సెస్ ని దక్కించుకుని ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటారు. చాలా మంది ఫ్లాప్ అయ్యి కనుమరుగవుతారు. అయితే కొద్ది మంది మాత్రం సక్సెస్ వచ్చినా కూడా కొన్ని కారణాలతో కనుమరుగు అయ్యారు. వారిలో మన్మధుడు లో మహేశ్వరి పాత్రలో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ అన్షు . ఈ అమ్మడు మొదటి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ఆ తర్వాత ప్రభాస్ కి జోడీగా రాఘవేంద్ర సినిమాలో నటించింది. ఆ సినిమాలోనూ నటిగా, అందంతో మెప్పించింది. 2004 లో జై అనే సినిమాలో నటించి ఆ తర్వాత కనిపించకుండా పోయింది. అన్షు కి ఆ తర్వాత కూడా చాలానే ఆఫర్లు వచ్చాయి. కానీ లండన్ వెళ్లి పోయి అక్కడ స్థిరపడింది. పెళ్లి, పిల్లలతో అక్కడే జీవితాన్ని గడిపింది. ఇప్పుడు అన్షు సినిమాల్లో రీ ఎంట్రీకి సిద్ధం అయ్యింది. పిల్లలు పెద్ద వారు అవ్వడంతో పాటు, తనకు ఇండస్ట్రీ లో ఇంకా కూడా మంచి గుర్తింపు ఉండటం, వస్తే ఆదరిస్తారు అనే నమ్మకం ఉండటంతో అన్షు రీ ఎంట్రీతో అదరగొట్టేందుకు రెడీ అయ్యిందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం సందీప్ కిషన్ సినిమాలో ఈమె కనిపించబోతుంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మిస్తున్న సందీప్ కిషన్ మూవీ లో కీలక పాత్రను చేసేందుకు అన్షు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె వయసు రీత్యా హీరో లేదా హీరోయిన్ లకు అమ్మ పాత్రలు చేసే అవకాశాలు ఉన్నాయి. మరి సందీప్ కిషన్ మూవీలో అన్షు ఏ పాత్ర లో కనిపించబోతుంది అనేది చూడాలి. ఈ మధ్య కాలంలో సీనియర్ హీరోయిన్స్ రీ ఎంట్రీ ఇచ్చి కుమ్మేస్తున్నారు. వారిలో చాలా మంది కూడా సెకండ్ ఇన్నింగ్స్ లోనే ఎక్కువగా సంపాదిస్తున్నారు. కనుక అన్షు కూడా తనకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.



